RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :225 | పేజీలు 8
శనివారం 26 ఏప్రిల్ 2025 | epaper.manasakshi.in | వెల: రూ.1.00



కాశ్మీర్‌లో

# ఆర్మీ ఆపరేషన్

## లష్కరేకమాండర్ అల్తాఫ్ హతం

**శ్రీనగర్,మనసాక్షి:** జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర మూకలపై భద్రతా దళాలు తుపాకులు గర్జిస్తున్నాయి. తాజాగా లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లల్లీని మట్టుబెట్టాయి. పహల్గాం దాడిలో పాల్గొన్న వారి కోసం జల్లెడపడుతున్న భద్రతా దళాలకు బందీపోరాలో అల్తాఫ్ ఆచూకీ తెలిసింది. శుక్రవారం ఉదయం ఆర్మీ-పోలీసు దళాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఉగ్రవాదులను గుర్తించడంతో ఎన్‌కౌంటర్ మొదలైంది. తొలుత ఓ ఉగ్రవాది గాయపడ్డాడు. ఆ తర్వాత భద్రతా దళాల్లోని అధికారి బాడీగార్డులకు తూటాలు తాకాయి. ఈక్రమంలో అల్తాఫ్‌ను మట్టు-బెట్టాయి. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కశ్మీర్‌లో అడుగుపెట్టిన వేళ ఈ ఎన్‌కౌంటర్ చోటు-చేసుకోవడం గమనార్హం. పహల్గాంలో ఉగ్రదాడి వెనక లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్ పాత్ర నేరుగా ఉన్నట్లు- దర్యాప్తు బృందాలు గుర్తించాయి. కశ్మీర్‌లో చురుగ్గా పనిచేస్తున్న మాడ్యూల్‌ను అతడే స్వయంగా నియంత్రిస్తున్నట్లు- గుర్తించారు. దీనిలో అత్యధిక మంది విదేశీ ఉగ్రవాదులు, కొందరు మాత్రమే స్థానికులు ఉండేటట్లు- చూసుకొన్నారు. వీరికి అండగా క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ, లాజిస్టిక్స్, దాక్కొనేందుకు ప్రదేశాలు ఏర్పాటు-చేసేందుకు కొందరు స్థానికులు పనిచేసేవారు. ఈ ఉగ్రబృందం కొన్నేళ్ల నుంచి ఇక్కడ చాలా దాడుల్లో పాల్గొంది. గత రెండేళ్లలో జరిగిన సోనమార్గ్, బూటపత్రి, గందర్బాల్ జరిగిన హైప్రొఫైల్ దాడుల్లో కూడా ఇవి పాల్గొన్నాయి. గతేడాది అక్టోబర్‌లో బూటపత్రిలో ఇద్దరు ఆర్మీ సిబ్బందిని

మిగతా 2లో



ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

# ఉగ్రమూకలకు గట్టి జవాబు ఇవ్వండి..

పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌లో కలపండి.. సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేసిన ఇందిరా గాంధీని ఆదర్శంగా తీసుకొని దాడులు చేయండి

ప్రధాని మోదీని ఉద్దేశించి సీఎం రేవంత్ పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా హైదరాబాద్‌లో కొవ్వొత్తుల ర్యాలీ మృతులకు నివాళి.. పాక్‌కు వ్యతిరేకంగా నినాదాలు

**హైదరాబాద్,మనసాక్షి:**పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ ముక్తకంఠంతో నినదిస్తోంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పాక్ పై దౌత్యపరమైన దాడికి తెరలేపింది. దేశం మొత్తం పాక్ కు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తోంది. ముష్కరుల దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్, ఎంపి ఒవైసీ, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ పీపుల్స్ ప్లాజా నుంచి నెక్లెస్ రోడ్, ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.. ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు.. ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నాయి.. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. పర్యాటకులపై దాడి చేసి చంపడం తీవ్రమైన ఘటన.. అందరం ఒక్క-టై తీవ్రవాదంపై పోరాడాలి.. భారత ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు మద్దతు ఇవ్వాల్సిన సమయం ఇది.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.. దాడులకు పాల్పడిన వారికి తగిన బుద్ధి చెప్పాలి.. పార్టీలకు అతీతంగా పని చేయాలి.. తీవ్రవాదాన్ని అంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.'మోదీజీ.. పాకిస్తాన్‌ను రెండు ముక్కలు చేయండి. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)ను భారత్‌లో కలపండి. 1967, 1971లో ఇలాంటి దాడులు జరిగినప్పుడు నాటి ప్రధాని ఇందిరా గాంధీ దీటైన జవాబు ఇచ్చారు. పాకిస్తాన్‌ను రెండు ముక్కలు చేసి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారు. ప్రధానిగా మీరు ఇప్పుడు తీసుకొనే ఎలాంటి నిర్ణయానికైనా మా సంపూర్ణ మద్దతు ఉంటుంది'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాదులు పర్యాటకులను హతమార్చడాన్ని నిరసిస్తూ శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లోని పీపుల్స్‌ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం

వరకు నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీకి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రమూకలకు గట్టి జవాబు ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు.





2లో..

## శుభం ద్వివేది కుటుంబానికి యోగి పరామర్శ

కుటుంబ సభ్యుల రోదనలతో కన్నీరు చిందించిన యోగి



2లో..

## జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు

బిఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



# నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

**సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి**

హైదరాబాద్:,**మనసాక్షి:** హెచ్‌ఐసీసీ లోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరుగుతోంది. పెట్టుబడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం లభించింది. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా కళాకారులు, పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో సదస్సుకు వారిని ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు.

భారత్ సమ్మిట్ - 2025 లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీ లు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి,

ఫీన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ.సదస్సుకు సమన్వయ అధికారిగా వ్యవహరించారు.

## కాంగ్రెస్‌ను, మోడీని ప్రశ్నిస్తూనే ఉంటాం



2లో

హామీలపై కాంగ్రెస్‌ను నిలదీస్తాం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



2లో..

## కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన

సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు



2లో..

## పాక్ పౌరుల జాబితా పంపండి

రాష్ట్రాల సిఎంలకు

అమిత్ షా ఆదేశం

అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు



2లో..

## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటంశ్రీనగర్‌లో మీడియాతో రాహుల్



2లో..

## ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

మద్దతు ధరలు రాక దళారులను ఆశ్రయిస్తున్న రైతులు

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీష్ రావు

## కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన

న్యూఢిల్లీ:కొల్లేరుపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన జరపాలని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి జస్టిస్ బీఆర్. గవాయి ధర్మాసనం ఆదేశాలు
ఇచ్చింది. కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యంపై తనిఖీ జరపాలని కేంద్ర సాధికార కమిటీకి సూచించింది. కొల్లేరులో ప్రైవేటు భూములను నోటిఫై చేయడంపై ప్రైవేటు మత్స్యకారుల సంఘం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొల్లేరు ప్రస్తుత స్థితిపై నివేదిక అందించాలని సీఈసీకి ఆదేశాలు ఇచ్చింది. ఏపీ వెట్ ల్యాండ్ స్టేట్ అథారిటీ సుప్రీంకోర్టు ఆదేశాలను సరిగా అమలు చేస్తున్నారో లేదోనని నివేదిక ఇవ్వాలని చెప్పింది. కొల్లేరు సరిహద్దులను పరిశీలించాలి, నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు స్టాండింగ్ కమిటీ- తీర్మానాలను, కొల్లేరు సరిహద్దులపై ఆర్ సుకుమార్ కమిటీ- ఇచ్చిన నివేదికను పరిశీలించి సమస్యను పరిగణలోకి తీసుకొని పరిష్కరించాలని సూచించింది. వన్యప్రాణుల సంరక్షణ చట్టంకు అనుగుణంగా కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యం నోటిఫై చేశారా ? కొల్లేరులో ఉన్న ప్రైవేటు భూ యజమానుల హక్కులను ఎలా సెటిల్ చేశారు. 12 వారాల్లోగా సుప్రీంకోర్టులో నివేదిక అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది.

## పాక్ పౌరుల జాబితా పంపండి

న్యూఢిల్లీ: ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటు-ందని పేర్కొంది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతేకాదు.. ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ-వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారీ కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు- మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు
సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసి వేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు- జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకొంది.

## ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

సిద్దిపేట: వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేయకపోవడం వల్ల రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు. క్వింటాకి 2,320 రూపాయలు మద్దతు ధర రావాల్సి ఉండగా దళారులకు 2 వేలు, 2,100 రూపాయలకే అమ్ముకుంటున్నారని చెప్పారు. ఇది రైతు కంటక ప్రభుత్వం అని హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మందికి చేయలేదని.. రైతు బంధుని వానకాలంలో ఎగ్గొట్టి యాసంగిలో రెండు మూడు ఎకరాలకే ఇచ్చారని తెలిపారు.అకాల వర్షాలు, వడగండ్ల వానల భయంతో రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని దళారులకు అమ్ముకునే దుస్థితి నెలకొందని హరీశ్‌రావు అన్నారు. గతేడాది వానాకాలంలో
మొత్తం 1 లక్షా 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి, కేవలం 52 వేల మెట్రిక్ టన్నులే సేకరించగలిగిందని అన్నారు. మిగతా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బయటకు వదిలేసిందని.. అంటే మూడొంతుల్లో ఒక వంతు మాత్రమే కొనుగోలు చేయగలిగిందని అన్నారు. రెండొంతుల ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు అమ్ముకున్నారని చెప్పారు. యాసంగి పంటకు కూడా ప్రభుత్వంలో అదే నిర్లక్ష్యం కనబడుతోందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు, గాలి దుమారం వల్ల మూడు నాలుగు లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నది. అందుకు ఎకరాకి 20 వేల రూపాయలను ఇన్‌పుట్ సబ్సిడీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ల ద్వారా నివేదిక తెప్పించుకొని రైతులను ఆదుకోవాలన్నారు. నంగునూరు మండలం పాలమాకుల వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్లు కొని వారం అయినా ఇంకా రైతులకి డబ్బులు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమో 48 గంటల్లో రైతులకు డబ్బులను అకౌంట్‌లో వేస్తున్నామని హైదరాబాద్‌తో చెబుతారని అన్నారు. గన్నీ బ్యాగులు నాణ్యంగా లేకపోవడం వల్ల హమాలీలకు ఇబ్బందిగా ఉందని.. తూకంలో క్వింటాకి రెండు కిలోలు తరుగు తీస్తున్నారని మండిపడ్డారు. అటు- అకాల వర్షాలు, ఇటు- రైతు బంధు, మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని వెంటనే ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం



శ్రీనగర్: పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

# కాంగ్రెస్‌ను, మోడీని ప్రశ్నిస్తూనే ఉంటాం

## హామీలపై కాంగ్రెస్‌ను నిలదీస్తాం

## ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి




నిజామాబాద్: వరంగల్ రజతోత్సవ సభో కాంగ్రెస్, బిజెపిల హామీలను వారి మోసాలను నిలదీస్తామని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఈ రెండు పార్టీలు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్‌ను,మోడీని ప్రశ్నిస్తూనే ఉంటామని ప్రశాంతరెడ్డి అన్నారు. కెసిఆర్ పాలన, మోడీ పాలనపై ప్రజల్లో చర్చ జరగాలన్నదే తమ లక్ష్యమని వేముల అన్నారు. వ్యవసాయానికి కెసిఆర్ ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందించిందని, ఇప్పుడు కాంగ్రెస్ ఎందుకు అందించలేక పోతున్నదని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి గ్యాస్ రాయితీ తగ్గించి.. ఎరువులు, యూరియా ధరలు పెంచిందన్నారు. భాజపా సోషల్ మీడియా తప్పుడు ప్రచారాన్ని సమష్టిగా తిప్పికొట్టాలన్నారు. బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రమూ బాగుపడ్డ దాఖలాలు లేవన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ పేరుతో భ్రమపెట్టడం అలవాటు చేసుకున్నారని అన్నారు. రైతురాజ్యం రావాలని, దీనికోసం అందరూ కలిసిరావాలని కెసిఆర్ ఇచ్చిన పిలుపుతో ఇప్పుడు మళ్లీ చర్చ మొదలయ్యిందని అన్నారు. కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. తెలంగాణలో రైతులకు ఇప్పుడు కష్టం వచ్చి పడిందని అన్నారు. గతంలో కెసిఆర్ తీసుకున్న నిర్ణయాల కారణంగా నీటి తీరువా లేదు. విద్యుత్తు చార్జీలు లేవు. ధాన్యం కూడా ప్రభుత్వమే కొన్నది. ఆనాడు రైతులు కెసిఆర్‌ను ఎంతగా ఆదరించారో చూస్తే తెలిసిందన్నారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధిస్తుందని, కాంగ్రెస్‌పై పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎగ్గొట్టేందుకు యత్నిస్తున్న తీరును నిలదీయాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఆశలు రేకెత్తించేలా అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని
తెలిపారు. వందరోజుల్లో హామీలు అమలుచేస్తామని చెప్పిన కాంగ్రెస్..ఏడాదిన్నర దాటుతున్నా వాటి విషయంలో ఎక్కడ వేసిన అక్కడే గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు.ఎన్నిసార్లు అబద్దాలు చెప్పుకుంటూ రైతులను ఆగం చేస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా ఏ ఒక్క హామీని సరిగ్గా అమలుచేసిన దాఖలాలు లేవన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు కేసీఆర్ సైనికుల్లా పనిచేయాలని వేముల సూచించారు. పసుపుబోర్డు, మద్దతు ధర ఇప్పిస్తానని మోసం చేసిన అర్వింద్‌కు బుద్ధి చెప్పాలన్నారు. అబద్దాలు చెబుతున్న కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పకపోతే ఇంకా ఆగం చేస్తారని అన్నారు. వరంగల్ సభతో ప్రజలకు వాస్తవాలు తెలియచేస్తామని అన్నారు.

# కాందహార్ హైజాక్ నుంచి క్రమంగా దాడులు

న్యూఢిల్లీ: కాందహార్ విమానం హైజాక్ ఘటనను ఏ భారతీయుడు మరచిపోడు. నేపాల్ వెళ్లిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేయించి, జైలు నుంచి విడుదలయిన ఉగ్రవాదులంతా పాక్‌లోనే ఉన్నారు. వారే తదుపరి అనేక టెరరర్ దాడులకు మూలకారుకులు. ముంబై మారణకాండ లాంటి ఘటనలకు కారకుడైన హఫీజ్ సయీద్.. టెర్రరిస్టులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి పోషిస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. గత కొంతకాలంగా ఈ టెర్రరిస్టు బృందం కశ్మీర్ లోయలో క్రియాశీలకంగా ఉన్నట్టు నిఘా వర్గాలు చెబుతున్నాయి. గతేడాది సోనమార్గ్, బూతాపత్రీ, గండేర్బల్ దాడుల్లో ఈ బృందమే పాలు పంచుకుంది. గత అక్టోబర్‌లో బూతాపత్రిలో జరిగిన దాడిలో ఇద్దరు ఆర్మీ జవాన్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు. అదే నెలలో సోనామార్గ్ టెన్నెల్ కార్మికులను టార్గెట్ చేస్తూ జరిగిన దాడిలో ఆరుగురు కార్మికులతో పాటు ఓ డాక్టర్ కూడా కన్నుమూశారు. అయితే, గత డిసెంబర్‌లో ఈ టెర్రరిస్టు బృందానికి చెందిన జునైద్ అహ్మద్ భట్ అనే లష్కర్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుపెట్టాయి. మిగిలిన వారు ఎలాగోలా తప్పించుకుని, సమీప అడవుల్లోకి పారిపోయారు. భారీ దాడి చేశాక ఈ ఉగ్రమూకలు అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోతాయని నిఘా వర్గాలు చెబుతున్నాయి. పాకిస్థానీ హ్యాండర్ల నుంచి తదుపరి ఆదేశాలు అందే వరకూ అక్కడి అడవుల్లోనే తలదాచుకుంటారని తెలిపాయి. తాజా దాడిలో పాల్గొన్న ఊగ్రవాదులు ఎల్ఈటీ చీఫ్ హఫీజ్ సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు
నియంత్రణలోని వారే అని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. వీరికి పాక్ మిలిటరీతో పాటు- ఐఎస్ఐ నుంచి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అంది ఉండొొచ్చని అనుమానిస్తున్నాయి. బైసరన్ లోయలో మూడు ప్రాంతాలను టార్గెట్ చేసుకున్న ఉగ్రమూకలు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. పోలీసుల కథనాల ప్రకారం, ఓ ప్రాంతంలో ఐదు మందిని, మరో మైదాన ప్రాంతంలో ఇద్దరిని, లోయ సరిహద్దు వద్ద మిగతా వారిని ఉగ్రవాదులు బలి తీసుకున్నారు. ఫెన్సింగ్ దాటి పారిపోగలిగిన వారు ఈ దాడి నుంచి తప్పించుకోగలిగారు. మరోవైపు, దాడికి పాల్పడిన వారి

# కాశ్మీర్‌లో ఆర్మీ ఆపరేషన్



హత్య చేసింది. అదే నెలలో సోనమార్గ్ సొరంగంలో పనిచేస్తున్న ఆరుగురు కార్మికులను కాల్చిచంపింది. ఈ ఉగ్ర బృందంలో కీలక సభ్యుడైన జునైద్ అహ్మద్ భట్ డిసెంబర్‌లో భద్రతా దళాలు దాచిగామ్ వద్ద ఎన్‌కౌంటర్ చేశాయి. మిగిలిన ఉగ్రవాదులు పారిపోయారు. ఆ తర్వాత ఈ బృందం చాలాకాలం అడవుల్లో ఎవరి కంటా పడకుండా గడిపింది.

ఈ బృందం నేరుగా హఫీజ్ సయీద్, అతడి డిప్యూటీ- సైఫుల్లా నుంచే ఆర్డర్లు తీసుకొనేది. ఇం-టె-లిజెన్స్ బృందాల అంచనాల ప్రకారం వీరికి భావజాలంతోపాటు- ఇతర ఏర్పాట్లు- వ్యూహాత్మకంగా సలహాలు, సూచనలు పాక్ ఇం-టె-లిజెన్స్ ఏజెన్సీ, మిలిటరీ నుంచి వచ్చేవని తెలిపారు. ఈ ఉగ్ర మూక పహల్గాంలో మూడు ప్రదేశాల్లో అత్యధికమందిని చంపారు. తొలుత ఒకచోట ఐదుగురిని కాల్చగా.. మైదాన ప్రాంతంలో ఇద్దరిని.. పారిపోయేందుకు యత్నించిన వారిలో చాలామందిని కంచె వద్ద హత్య చేశారు. ఈ ఉగ్రమూకలో హషీమ్ ముసా, అలిభాయ్ పాక్ జాతీయులు. ఈ మొత్తం బృందంలో ప్రతి సభ్యుడిపైనా ప్రభుత్వం రూ.20 లక్షల రివార్డ్‌ను ప్రకటించింది.

## ముగిసిన చంద్రమౌళి అంత్యక్రియలు

విశాఖపట్టణం: పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖ వాసి చంద్రమౌళి అంతిమయాత్రలో హోంమంత్రి అనిత, మంత్రి సత్యకుమార్, కూటమి నేతలు పాల్గొని నివాళులర్పించారు. ఉగ్రవాదుల చర్యను పార్టీలు, కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. చంద్రమౌళి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటు-ంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 25 మంది భారతీయులు కాగా, ఒకరు నేపాల్‌కి చెందిన వ్యక్తి. ఈ దాడిలో 25 మంది భారతీయులలో ఇద్దరు తెలుగు వ్యక్తులు కూడా ఉన్నారు. నెల్లూరులోని కావలికి చెందిన మధుసూదన్ రావు, విశాఖపట్నానికి చెందిన చంద్రమౌళి ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వ అండగా ఉంటుందని మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చారు. విశాఖపట్నానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి ఇంటికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రమౌళి కుటుంబం ఈ ఘటనను తలచుకుని తీవ్రంగా విలపించింది. మంత్రి వారిని ఓదార్చి, ప్రభుత్వం వారి పక్షాన
నిలుస్తుందని ధైర్యం చెప్పారు. పహల్గామ్ ఘటనపై మాట్లాడుతూ... ఏకతాటిపై నిలబడాల్సిన సమయం ఇది అని, టెర్రరిజానికి మతం లేదన్నారు. కానీ.. పహల్గామ్ ఘటనలో మాత్రం హిందువులను టార్గెట్ చేసి చంపారన్నారు. కల్మా చదవమన్నారని, రాదని చెప్పిన వారిని మోకాళ్లపై కూర్చోబెట్టి బుల్లెట్లు దింపారని బాధితులు చెబుతుంటే బాధాకరంగా అనిపించిదని ఆయన తెలిపారు. అమానుషంగా చంపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు తమ బాధను తను చెప్పుకున్నప్పుడు నోటివెంట మాటలు రాలేదని ఆయన అన్నారు. ఇది అందరి బాధ్యత అని, ఇది పూర్తి ఖండిచాల్సిన విషయమన్నారు. పార్టీలకు అతీతంగా ఈ మారణ హోమాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు.

## జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

హైదరాబాద్:రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టు రావడంతో బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్‌డీఎస్ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్‌డీఎస్ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్ఏ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు..కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

## శుభం ద్వివేది కుటుంబానికి యోగి పరామర్శ



కాన్పూర్: జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. కుటుంబసభ్యులతో కలిసి సరదాగా విహార యాత్రకు వచ్చిన వారికి విషాదమే మిగిలింది. ఉగ్రదాడిలో చనిపోయిన వారిలో కాన్పూర్‌కు చెందిన శుభం ద్వివేది ఒకరు. భార్యతో కలిసి శుభం వివాహరయాత్రకు పహల్గామ్‌కు వచ్చి ఉగ్రతూటాలకు బలయ్యారు. శుభంకు రెండు నెలల క్రితమే వివాహం జరిగింది. విహహం జరిగి, ఎంతో మంచి భవిష్యత్ ఉన్న శుభం.. ముష్కరుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోవడం ప్రతిఒక్కరినీ కలిచి వేసింది. అలాగే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా తీవ్ర భావోద్వేనికి గురయ్యారు. కన్నీరు పెట్టు-న్నారు. యోగి ఆదిత్యనాథ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.ఉగ్రమూకల దాడిలో అమరుడైన శుభం ద్వివేది కుటుంబాన్ని పరామర్శించేందుకు యూపీ సీఎం యోగి వెళ్లారు. సీఎంను చూడగానే శుభం భార్య ఐష్ణయ కన్నీరుమున్నీరుగా విలపించారు. శుభం తండ్రిని ముఖ్యమంత్రి ఓదార్చారు. తప్పుకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. శుభం తల్లిదండ్రులకు ఆయన ఒక్కడే సంతానమని, రెండు నెలల క్రితమే వివాహం జరిగినట్లు చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే శుభం కుటుంబ సభ్యులకు సీఎం యోగి సానుభూతిని తెలియజేశారు.కాగా.. శుభం ఇంటికి సీఎం యోగా వెళ్లగానే అక్కడ ఒక ఉద్వేగభరితమైన వాతావరణం నెలకొంది. సీఎంను చూడగానే శుభం కుటుంబసభ్యులు కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా శుభం భార్య చెప్పిన మాటలతో ముఖ్యమంత్రి యోగి కూడా చలించిపోయారు. 'ఉగ్రమూకల దాడిలో నా భర్త మరణించాడు.. సార్ మేము ప్రతీకారం తీర్చుకోవాలని అనుకుంటున్నాం' అంటూ కన్నీరు పెట్టుకుంటూ ఐష్ణయ చెప్పిన మాటలతో యూపీ సీఎం కూడా తనను తాను నియంత్రించుకోలేకపోయారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని.. తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. యూపీ సీఎం యోగీ.. శుభం ఇంటి నుంచి కన్నీరు పెట్టుకుంటూ వెళ్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోను చూసి నెటిజన్లు కూడా భావోద్వేగానికి గురవుతున్నారు. ఇక.. శుభం ద్వివేది అంత్యక్రియలు గురువారం ప్రభుత్వ అధికారికి లాంఛనాలతో నిర్వహించారు. దేవోరి ఘాట్‌లో వేలాది మంది ప్రజలు శుభంకు కన్నీటితో వీడ్కోలు పలికారు.

# ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ

**మిర్యాలగూడ, ఏప్రిల్ 25, మన సాక్షి :**



ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా, మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని మిర్యాలగూడ మండలం, లక్ష్మీపురం గ్రామంలో ఇండ్లు లేని 80 మంది నిరుపేదలకు ఎం ఎల్ సి శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, తమ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిన వాగ్దానాలన్నింటిని నెరవేరుస్తున్నదని తెలిపారు. ముఖ్యంగా 6 గ్యారెంటీలను అమలు చేసి ప్రజా ప్రభుత్వమని నిరూపించుకుంటున్నదని చెప్పారు. ప్రత్యేకించి లక్ష్మీపురంలో నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇచ్చేందుకుగాను 2022 లో 437 సర్వే నంబర్లో నాలుగు ఎకరాల 37 కుంటల భూమిని భూమి కొనుగోలు పథకం కింద కొనుగోలు చేసినప్పటికీ గత ప్రభుత్వం అప్పటినుండి పెండింగ్ లో పెట్టడం జరిగిందని తెలిపారు. తాను ఎం ఎల్ ఏ అయిన తర్వాత గుట్టలతో నిండి ఉన్న ఈ స్థలాన్ని చదును చేయించి, లే అవుట్ ఏర్పాటు చేసి పట్టాలివ్వడం జరిగిందన్నారు. ఇందుకు కృషి చేసిన స్థానిక రెవెన్యూ అధికారులు సబ్ కలెక్టర్, తహసిల్దార్ ల పాత్ర మరువలేనిదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఎక్కడా లేనివిధంగా 80 మంది నిరుపేదలకు ఇంటి పట్టాలివ్వడం సంతోషంగా ఉందన్నారు. పట్టాలు ఇచ్చిన ఈ ఇంటి స్థలాలలోనే ఇందిరమ్మ ఇండ్లను సైతం నిర్మించి. ఇస్తామని, ఇందిరమ్మ కాలనీగా ఏర్పాటు చేస్తామనిచెప్పారు. దీనిని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని పట్టాలు పొందిన వారందరికీ ఇండ్లు కట్టిస్తామని తెలిపారు. ఎం ఎల్ సి శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మిర్యాలగూడ తహసిల్దారు హరి తదితరులు ఉన్నారు.

# రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

**మంగపేట ఏప్రిల్ 25, మన సాక్షి:**



ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి ఆదేశాల మేరకు, కమలాపురం గ్రామ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్, ఆధ్వర్యంలో, కమలాపురంలోని శ్రీ లక్ష్మీనరసింహ సిమెంట్ బ్రిక్స్ పక్కన, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం ముందు, చలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ (25) రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ ను మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుడుముల లక్ష్మీనారాయణ, మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలోని పాలకులు తెలంగాణకు అన్ని రంగాల్లో అన్యాయం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేక తనకున్న అన్ని పదవులకు రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001 లో కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేశారన్నారు. టిఆర్ఎస్ 14 సంవత్సరాల పోరాటం ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందన్నారు. 10 సంవత్సరాల తెలంగాణ సుభిక్ష పాలన చేసిన నాయకుడు తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో ఈనెల 27 న వరంగల్ ఎల్కతుర్తి రోడ్డులో జరిగే 25 సంవత్సరాల రజతోత్సవ సభకు సబండ వర్గాల ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పప్పు వెంకటరెడ్డి, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లగురువుల తిరుపతి, జిల్లా యూత్ నాయకులు యాసం హరీష్, గోపి నాయక్, పబ్బోజు సత్యనారాయణ చారి, గాదె శ్రీనివాస చారి, మండల రవీందర్, ఎలవర్తి శ్రీనివాస్, ఆకుల ప్రభాకర్, కాసర్ల చంద్రం, గోమాస చంద్రావు, పగడాల వెంకటరెడ్డి, గంగెర్ల వెంకటేశ్వర్లు, కమలాపురం సోషల్ మీడియా ఇన్చార్జి బీస్ సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చెయాలి

**మంగపేట,ఏప్రిల్ 25, మన సాక్షి:**

వరంగల్ ఎల్కతుర్తిలో ఏప్రిల్ 27న, నిర్వహించనున్న బిఆర్ఎస్ రజోత్సవం సభను ఘనంగా జరిపేలా అందరూ భారీగా తరలిరావాలని మంగపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన జిల్లా యువజన నాయకులు నిమ్మగడ్డ ప్రవీణ్ పిలుపునిచ్చారు. ప్రవీణ్ మాట్లాడుతూ ఈసభలో బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు. పాల్గొని తెలంగాణ ప్రజలకు భవిష్యత్తు దిశ నిర్దేశం అవకాశం ఉందని తెలిపారు. కొత్త ఆలోచన ప్రజా సమస్యలపై సమగ్ర పరిష్కార మార్గాలని సభలు కేసీఆర్ వెల్లడించే అవకాశం ఉందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఐటి పారిశ్రామీకా, అభివృద్ధి నాడు రాష్ట్రానికి, తీసుకువచ్చిన పెట్టుబడులు ఉద్యోగ అవకాశాలు నూతన తెలంగాణకు నాంది పలికినట్టు తెలిపారు. యువజన నాయకులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున హాజరుకావాలని ప్రవీణ్ పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలి



**భీంగల్,ఏప్రిల్ 25,మన సాక్షి:**

ఈ నేల 27 న జరిగే ఛలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు భారీగా తరలి వెళ్లి సభను విజయవంతం చేయాలని భీంగల్ మండలం బడాభీంగల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రాగుల అశోక్, మల్లెల శ్రీకాంత్ పేర్కొన్నారు. రజతోత్సవ వాల్ పోస్టర్లను గోడలపై అతికించారు.. ఈ సందర్భంగా మాట్లడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ ఆవిర్భవించిందని, ఎన్నో ఒడిదుడుకులు, కష్టాలను అధిగమించి తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ నాయకత్వంలో సాధించుకున్నామన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే కేసిఆర్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని అన్నారు..సభలో కేసీఆర్ చెప్పే మాటల కోసం రాష్ట్ర ప్రజలంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. రజతోత్సవ సభకు పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు..

# మంచినీటిని వృధా చేయవద్దు



**రామసముద్రం,ఏప్రిల్ 25, మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా మండలకేంద్రం లోని కాప్పల్లి గ్రామపంచాయతీకి సంబంధించిన అజ్జంరెడ్డిపల్లి గ్రామంలో మంచినీటి కొళాయిల నుండి వచ్చే నీళ్లు వృధాగా వదలకూడదని ప్రజలందరికీ సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది . అలాగే పైపులైను లీకేజీ లేకుండా ప్రజలందరూ వాటిని అరికట్టాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు ఇవ్వడం జరిగినది. అలాగే కాప్ప ల్లి గ్రామ పంచాయతీ లోని దిన్నిమీద దిగువ హరిజనవాడలో మంచినీటి ట్యాంకును పరిశీలించి అందులో ట్యాంక్ క్లీన్ చేసిన వేస్ట్ నీరు పోవు పైపులను మరమ్మత్తులు చేయాలని సర్పంచ్ కి పంచాయతీ సెక్రెటరీకి సూచనలు ఇవ్వడం జరిగింది , వెంటనే పైపులను మరమ్మత్తు చేయిస్తానని సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోఎ స్ ఎ .గఫూర్ , సర్పంచ్ నారాయణమ్మ తిప్పరాజు పంచాయతీ కార్యదర్శి బాబా మస్తాన్ ఇంజనీర్ అసిస్టెంట్ ప్రజలు పాల్గొన్నారు .

# ఎమ్మెల్యే సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

## కోటి యాభై లక్షలు నిధులతో సిసి రోడ్లు

**నర్సింహులపేట,ఏప్రిల్ 25,మన సాక్షి:**



డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ సహకారంతో మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మొదటి వార్డులో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి మండలంలో గ్రామ గ్రామాన సీసీ రోడ్డు నిర్మాణ పనులు నిర్వహించడం జరిగిందన్నారు. కేవలం నరసింహులపేట మండల కేంద్రంలోనే కోటి యాభై లక్షలు నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చడం జరుగుతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు చేయలేని పనులు అధికారం పోయినాక అది చేస్తాం ఇది చేస్తాం అని మాయమాటలు చెప్తుందని బీఆర్ఎస్ పార్టీ మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేవేస్తామని దీనికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అలవాల శ్రీనివాస్,గ్రామపార్టీ అధ్యక్షుడు కదుదుల రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ అనురాధ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచినీళ్ల రఘు, కాసయ్యాకయ్య,గౌనియాదగిరి, ఏరనాగి రమేష్,ఎర్రనాగివెంకన్న, యాకయ్య,రవి తదితరులు పాల్గొన్నారు.

# సాగులో ఉన్న ప్రతి రైతుకు భూమిపై హక్కు

## మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి





**మిర్యాలగూడ, ఏప్రిల్ 25, మన సాక్షిబీ**

సాగులో ఉన్న ప్రతి రైతుకు భూమిపై హక్కు కల్పించాలన్న ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. భూభారతి చట్టం( భూమి హక్కుల చట్టం -2025) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ మండల కేంద్రంలో భూ భారతిపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని నిరూపించుకుంది అని అన్నారు. ధరణిలో అనేక లోటు పాట్లు ఉన్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టం తీసుకురావాలన్న ఉద్దేశంతో పలువురు మేధావులు, రైతులు, రైతు సంఘాలు అందరితో చర్చించి ముందుగా కొన్ని మండలాలను పైలట్ మండలాలుగా తీసుకున్నదని, అందులో నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్, అడవిదేవులపల్లి కూడా ఉండేవని ,అయితే అనంతరం తిరుమలగిరి సాగర్ మండలంలో అన్ని రకాల భూ సమస్యలు ఉన్నందున ఆ మండలాన్ని పైలెట్ మండలం గా తీసుకున్నట్లు తెలిపారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ ధరణి స్థానంలో తీసుకువచ్చిన భూ భారతి చట్టం రైతులకు అన్ని రకాల మేలు కలిగిస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధరణిలో లేని అనేక వెసులుబాట్లు భూ భారతిలో ఉన్నాయని, భూముల వివరాలన్నింటినీ భూ భారతి లో ఆన్లైన్ లో ఉంచే వ్యవస్థ ఉందని తెలిపారు. రిజిస్ట్రేషన్ ,మ్యుటేషన్ తదితర వాటికి భూ భారతి చట్టంలో రైతు ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. భూమి కొనుగోలు చేసిన 30 రోజులలో మ్యుటిషన్ కాకపోతే 31వ రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందన్నారు. రికార్డులను సరి చేసె అధికారంఆర్డీవో కు ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న రెవెన్యూ గ్రామ పరిధిలో భూముల వివరాలన్నింటినీ రైతులందరికీ కనిపించే విధంగా ప్రదర్శించడం జరుగుతుందని, వీటి ద్వారా ఏవైనా సవరణలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మిర్యాలగూడ తహసిల్దారు హర, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.

# దోమలతోనే మలేరియా వ్యాధి

**అర్వపల్లి,ఏప్రిల్ 25,మన సాక్షి:**



మలేరియా వ్యాధి దోమల ద్వారానే వస్తుందని దోమలను నివారిస్తే మలేరియా వ్యాధిని అరికట్టవచ్చని మండల విద్యాధికారి డాక్టర్ భూక్య నగేష్ నాయక్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆసుపత్రి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మలేరియా వ్యాధికి కారణమైన దోమలు మన ఇంటి పరిసరాలను మురికి నీటిలో అభివృద్ధి చెందుతాయని అన్నారు. చలి జ్వరంతో వచ్చిన రోగులకు తప్పనిసరిగా మలేరియా ఉంటుందని అన్నారు. పూల కుండీలు కాలి గోళాలు, టైర్లు, కాళీ కొబ్బరి బొండాలు, నీరు నిల్వ ఉండడం వలన దోమల రాప్తి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మాలోతు బిచ్చు నాయక్, సూపర్వైజర్ లలిత, సునీత, జ్యోతి, కలమ్మ వాణి గౌతమి సైదమ్మ కుంభం వీరయ్య గౌడ్,నాగరాణి విజయశాంతి గిరిజా శ్వేతా శైలజ ఆశా కార్యకర్తలు స్వరూప అరుణ, సామాజిక కార్యకర్త శ్రీరాముల సాయిరాం పాల్గొన్నారు.

# చలో వరంగల్ సభను విజయవంతం చేయాలి

**శంకర్‌పల్లి,ఏప్రిల్ 25,మన సాక్షి:**



బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని, ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఎల్.బి నగర్ నియోజకవర్గంలోని చైతన్యపురి డివిజన్‌లోనీ ఫణిగిరి కాలనీ తెలంగాణ చౌరస్తాలో శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు శివ ప్రకాష్ ఆధ్వర్యంలో జెండా పండగను ఘనంగా నిర్వహించారు. ఈ జెండా పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్నాలుగేళ్ల ఉద్యమం, పదేళ్ల ప్రభుత్వంలో.. ఇప్పుడు ఏడాదిన్నరగా ప్రతిప క్షం.. ఏ పాత్ర అయినా బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ తెలంగాణ పక్షమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కొత్తపేట, చైతన్యపురి మాజీ కార్పొరేటర్లు సాగర్ రెడ్డి, విటల్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ తోట మహేష్ యాదవ్, మహిళా ప్రెసిడెంట్ నాగలక్ష్మి, చంద్రశేఖర్, ఫణిగిరి కాలనీ ప్రెసిడెంట్ అజయ్ కుమార్, రవి యాదవ్, కడియం మోహన్, ప్రవీణ్ కుమార్, సాయినాథ్ రాజ్, సాయి యాదవ్, సుబ్బు, సుధాకర్, తరుణ్, పవన్, గణేష్, వల్లీ, ఆసిఫ్, శ్రీహరి, పవన్, నరేష్, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా స్వామివారి రథోత్సవం

**చింతపల్లి,ఏప్రిల్ 25,మన సాక్షి:**



కోరిన కోరికలు తీర్చే దైవంగా కొంగుబంగారమై గత 200 వందల సంవత్సరాలకు పూర్వం గ్రామ సమీపంలో గుట్టపై శ్రీశ్రీ కూర్మాచల సీతారామచంద్రమూర్తి ఆలయం ఆనాటి పెద్దలు నెలకొల్పడం జరిగింది. ఆనాటి నుండి ప్రతి సంవత్సరం గ్రామంలో స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఆనవాయితీగా జరుపుకోవడం జరుగుతుంది. అందులో భాగంగా దాతల సహకారంతో ఈ సంవత్సరం కూడా వేలాది మంది భక్తుల నడుమ స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమాన్ని కనుల పండుగ నిర్వహించారు. అదే విధంగా వారం రోజులు జరిగే ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తుల నడుమ అంగరంగ వైభవంగా యువకులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని రథోత్సవం పై కూర్చోపెట్టి భక్తిశ్రద్ధలతో జైశ్రీరామ్ జైశ్రీరామ్...అంటూ నినాదాలు చేస్తూ యువకులు రథాన్ని లాగారు. ఈ కార్యక్రమానికి పలువురు పలువురు బిజెపి, కాంగ్రెస్, టిఆర్ఎస్ ముఖ్య నాయకులు హాజరై స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాన్నించి విచ్చేసిన భక్తులకు మాజీ ఎంపిటిసి మోర సత్తెమ్మ కుమార్తె కలమ్మ భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గండు శ్రీనివాస్, గడిగ నరసింహ, కొప్పుల జంగయ్య గౌడ్, గండు వెంకటయ్య, ముద్దం కృష్ణయ్య గౌడ్, గడిగ వెంకటయ్య, గడియ మారయ్య, చందూరు అబ్బయ్య, తమ్ముడగోని జంగయ్య మాజీ సర్పంచ్ మర్ల వెంకటయ్య, గ్రామ పెద్దలు, వేద పండితులు, బిజెపి రాష్ట్ర కార్యదర్శిసమ్మిడి ప్రకాష్ రెడ్డి, సమ్మిడి విజయరామ్ రెడ్డి, మాజీ ఓబీసీ సెల్ కమిటీ సభ్యులు తల్లోజు ఆచారి, కేతావత్ లాలు నాయక్ జిల్లా కార్యదర్శి గోపిడి అనిల్ రెడ్డి, కురంపల్లి మాజీ సర్పంచ్ దావా శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి



**శాలిగౌరారం,ఏప్రిల్ 25,మన సాక్షి:**

బీసీలకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర నాయకులు చుక్కల సత్య నారాయణ, గుణగంటి చంద్రశేఖర్ గౌడ్ లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం శాలిగౌరారం మండల కేంద్రంలో బీసీ కులా సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ జనాభాలో 70 శాతం పైగా ఉన్న బీసీలు స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల దాటిన ఇంకా పేదరికం ఆకలి నిరుద్యోగం నయవంచన దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలలో చైతన్యం తీసుకురావడానికి మన ఆలోచన సాధన సమితి పేరుతో ఈ ఏడాది ఏప్రిల్ 15న తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ ఆవిర్భవిందని ఈ సమితికి కటకం నర్సింగ్ రావు వ్యవస్థాపక అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో మన ఆలోచన సాధన సమితి జిల్లా నాయకులు పాశం సత్యనారాయణ, గూడ చెన్నయ్య, ముద్రబోయిన లచ్చయ్య యాదగిరి గౌడ్, శాలిగౌరారం మండల బీసీ సంఘాల నాయకులు నిమ్మల కృష్ణమూర్తి, నల్ల చక్రపాణి, భూపతి సత్యనారాయణ, రంగు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతులకు సకల ప్రయోజనాలు: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**వేములపల్లి,ఏప్రిల్ 25, మన సాక్షి:**



భూభారతి చట్టంతోనే రైతులకు సకల ప్రయోజనాలు కలుగుతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సామాన్యుల భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టం రూపొందించారని పేర్కొన్నారు. శుక్రవారం వేములపల్లి మండలంలోని సల్కునూరు ఎక్స్ రోడ్ ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ నందు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రైతులకు భూ భారతి కొత్త ఆరోఓఆర్ చట్టం 2025 పై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూభారతి చట్టంతో రైతులకు న్యాయమైన సేవలు అందుతాయని అన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా పరిష్కారం అవుతాయని చెప్పారు. సామాన్య రైతులకు భూ సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న రైతులకు సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. నూతన భూభారతి చట్టంలో సకల సౌకర్యాలు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు.

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ధరణితో గతంలో రైతులు భూ సమస్యలతో సతమతమయ్యారని అన్నారు. భూ సమస్యలు పరిష్కారం కోసం ఆఫీసులో చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడ్డారన్నారు. గత ప్రభుత్వం ధరణి పోర్టల్ ను ప్రవేశపెట్టి రైతులను అరిగోస పెట్టిందన్నారు. గత ప్రభుత్వం పాలనలో ధరణి వ్యవస్థని తీసుకువచ్చింది, ధరణి కాగితాలను బంగాళాఖాతంలో వేశామని ఎద్దేవ చేశారు. ప్రభుత్వం కొత్తగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నప్పటికీ చట్టంతో రైతులు సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయని తెలిపారు. 14 నెలలు పాటు నిపుణులు కమిటీ వేసి భూభారతి చట్టం తీసుకువచ్చారని అన్నారు. త్వరలోనే గ్రామాల వారిగా గ్రామసభలు నిర్వహించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని క్రమక్రమంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. భూ భారతి ద్వారా ప్రణాళిక బద్దంగా భూ సమస్యలు పరిష్కారమవుతాయని త్వరలో జరగబోయే గ్రామ సభల ద్వారా చిన్న చిన్న సమస్యలు ఉంటే ఎక్కడికక్కడే పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. రైతులు భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఎంపీడీవో శారదా దేవి,తహసిల్దార్ పుష్పలత, కోటేశ్వరి, ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, స్పందన రెడ్డి, ఎంపీపీ పుట్టల సునీత, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలి కాంతారెడ్డి,ప్రజా ప్రతినిధులు రావు ఎల్లారెడ్డి, దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి,సతీష్ రెడ్డి, భరత్, ప్రవీణ్, సైదులు, వీరేందర్, సుధాకర్ రెడ్డి, వ్యవసాయ అధికారులు, రెవెన్యూ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# ఎస్.వి.ఆర్ హాస్పటల్ లో అరుదైన చికిత్స

## 70 ఏళ్ల వృద్ధుడికి కిడ్నీలో రాళ్ల తొలగింపు

**సూర్యాపేట,ఏప్రిల్ 25,మన సాక్షి:**



ఎటువంటి సర్జరీ లేకుండానే 70 ఏండ్ల బాధితుడికి మత్తు ఇంజక్షన్ ఇవ్వకుండా కిడ్నీ నుంచి రాళ్లను తొలగించినట్లు ఎస్వీఆర్ కిడ్నీ కేర్ డాక్టర్ సి సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం ఎస్వీఆర్ కిడ్నీ కేర్ హాస్పటల్లో చేసిన అరుదైన చికిత్స వివరాలను వైద్యులు వెల్లడించారు. సూర్యపేట జిల్లా మేళ్ళ చెరువు మండలం,రేవూరు గ్రామానికి చెందిన కన్నెబోయిన నరసయ్య 70ఏండ్లు బాధితుడు రెండు నెలల నుండి మూత్రశయంలో నొప్పితో బాధపడుతూ ఎస్వీఆర్ కిడ్నీ హాస్పిటల్ ను సంప్రదించారని డాక్టర్ తెలిపారు. బాధితుడికి స్కానింగ్ నిర్వహించగా రిపోర్ట్ లో 2,2.3,2.5 ఎంఎం స్టోన్ ఉండటంతో బాధితుడు నొప్పితో బాగా బాధపడుతున్నాడని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఎండోస్కోపీ పద్ధతుల్లో నాలుగు గంటల పాటు వైద్యులు శ్రమించి మూత్ర నాళంలోకి సన్నని వంగే ట్యూబ్ యూరిక్ టెరోస్కోప్ ను కిడ్నీలోకి పంపించి అక్కడ ఉన్న మూడు రాళ్లను పగలగొట్టి కిడ్నీలో రాళ్ళను తొలగించామని తెలిపారు. ఈ పద్ధతి ద్వారా నొప్పి తక్కువగా ఉండి త్వరగా కోలుకోవడం జరుగుతుందని తెలిపారు. రాళ్లని తొలగించిన అనంతరం బాధితుడు కోల్కున్నాడన్నారు. అదే ఆపరేషన్ ద్వారా అయితే చికిత్స చేస్తే రెండు లక్షల ఖర్చుతో పాటు రెండు నెలల పాటు పూర్తిగా రెస్టు తీసుకోవాలని తెలిపారు. చికిత్స అనంతరం పేషెంట్ కు మెడిసిన్,దారి ఖర్చులకు వంద రూపాయలు ఆరోగ్యశ్రీ ద్వారా అందజేశారు. ఎవరైనా ఇలాంటి సమస్యలుంటే మా హాస్పిటల్లో సంప్రదించాలని తెలిపారు. అనంతరం పేషంటు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ డాక్టర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు, ఆరోగ్య శ్రీ ఆఫీసర్ సంకోజు మధుసూదనాచారి, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**కొండమల్లేపల్లి,ఏప్రిల్ 25,మన సాక్షి:**



కొండమల్లేపల్లి మండలం చిన్న అడిశర్ల పల్లి గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి చెందాడు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో అనుముల మండలానికి చెందిన వంగాల లాలయ్య అతను తన బంధువుల ఇంటికి దేవరకొండ కి వెళ్లి బంధువులను కలిసి తిరిగి తన స్వగ్రామం అనుములకు బైక్ పై వెళ్తుండగా మార్గమధ్యంలో సంజీవని ట్రస్ట్ చిన్న అడిచర్ల పల్లి గ్రామ శివారుకు చేరుకున్న సమయంలో ఎదురుగా సాగర్ వైపు నుండి వస్తున్న ఆర్టిసి బస్సు డ్రైవర్ బస్సులు అతివేగంగా జాగ్రత్తగా నడిపి అదుపు చేయలేక ఎదురుగా మృతుడికి టక్కరి చేయడం వలన తల పగిలి ఎడమ కాలు ఎడమ చేయి విరిగి అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. తన భార్య అయిన వంగాల మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుగుతుందని కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి తెలిపారు.

# క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**అర్వపల్లి,ఏప్రిల్ 25,మన సాక్షి:**



క్షయ వ్యాధి (టిబి) పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కలిగితే ఆ వ్యాధిని మన మధ్యలో లేకుండా చేయగలమని అర్వపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేష్ నాయక్ అన్నారు. క్షయ వ్యాధి అవగాహన సదస్సు ను మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మాపురంలో ఈ సదస్సును నిర్వహించారు. 60 సంవత్సరాలు పైబడిన వారు మధుమేహం బిపి ఉండి బరువు తక్కువగా ఉన్నట్లయితే పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామా నుండి 20 నుండి 30 మంది కి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్షయ వ్యాధి ఉన్నట్టు అనుమానం ఉంటే ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలను చేయించుకోవాలని అన్నారు. అన్ని పరీక్షలను ఉచితంగా నిర్వహించి మందులను పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీబి నోడల్ పర్సన్ కుంభం వీరయ్య గౌడ్, ల్యాబ్ టెక్నీషియన్ చొక్కయ, ఎమ్మెల్ హెచ్పిపి వాణి, హెల్త్ అసిస్టెంట్ దుర్గమ్మ, ఆశ కార్యకర్తలు స్వరూప సుధా సైదమ్మ పాల్గొన్నారు.

# వరంగల్ కు బయలుదేరిన సైకిల్ యాత్ర

**సూర్యాపేట,ఏప్రిల్ 25,మన సాక్షి:**



ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ కు సూర్యాపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బీఆర్ ఎస్ పార్టీ పట్టణ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కీసర వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి సైకిల్ యాత్ర బయలుదేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైకిల్ యాత్రకు అడుగుఅడుగున స్వాగతం పలుకుతూ విరాళాలు అందజేస్తున్నారని తెలిపారు. అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కెసిఆర్ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా కొరివి వీరన్న విరాళం అందజేయగా ఎల్గూరి రాంబాబు గౌడ్ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గాలి సాయికిరణ్, వెన్న రవితేజరెడ్డి, మంద కమలాకర్, దొనకొండ నరేష్, కొమ్మ ప్రవీణ్, గోనె అశోక్, రుద్రారపు నాగరాజు, రాకురి సైదులు, ప్రభాకర్, శివరామకృష్ణ, గణేష్, గట్టు సాయి, దేశ గాని శ్రీనివాస్ గౌడ్, శిగ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభను విజయవంతం చేయాలి



**శాలిగౌరారం,ఏప్రిల్ 25,మన సాక్షి:**

తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ ఆదేశానుసారం ఈనెల 27న జరగబోయే చలో వరంగల్ భారత రాష్ట్ర సమితి రజితోత్సవ బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరుతూ ఆకారంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షులు అయితగోని వెంకన్న గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కే సి ఆర్ పాలనలో ప్రజలు సుబిక్షంగా ఉన్నారని మళ్ళీ బి ఆర్ ఎస్ పాలన నే ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. బిఆర్ఎస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ వలిశెట్టి చంద్రకళ- దశరథ తో పాటు , వివిధ హెూదాలో ఉన్న నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడిపై కాంగ్రెస్ నిరసన

**నల్లగొండ,ఏప్రిల్ 25 ,మన సాక్షి:**




కాశ్మీర్లోని పహల్గాంలో పర్యాటకల పై ఉగ్రవాదులు జరిపిన దాడిపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర నిరసన తెలిపి మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ దేశ ప్రజలంతా ఐక్యంగా ఉంటూ అభివృద్ధిలో నడుస్తుంటే ఓర్వలేని పాకిస్తాన్ ప్రభుత్వం ఉగ్రవాదుల తోటి అమాయకుల ప్రాణాలను బలి గోన్నదన్నారు. ఉగ్రవాదులను వెంటనే ఉరితీయాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు .దేశ సమైక్యతకు కమగ్రతకు భంగం ఏర్పడితే దేశ ప్రజలంతా ఒకటై ఐక్యత చూపాలన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్. మాజీ జడ్పిటిసి ఒంగోరు లక్ష్మయ్య పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి .జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గోపగాని మాధవి పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య,అశోక్ సుందర్ సూ రెడ్డి సరస్వతి రూప,మాకి కౌన్సిలర్లు పార్టీ ప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కర్ణాటక భార్డర్ లో వాహనాలు తనిఖీ

**రామసముద్రం,ఏప్రిల్ 25,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని కర్ణాటక భార్డర్ లో వాహనాలు తనిఖీ నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం కర్ణాటక భార్డర్ నుంచి వచ్చే వాహనా లను తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై రవికుమార్ తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపి పట్టు బడితే ఎంతటి వారినైన ఉపేక్సించేది లేదన్నారు. వాహనాలు తనిఖీలో పాల్గొన్నా ఎస్సై రవి కుమార్,కానిస్టేబుల్ పురుషోత్తం పాల్గొన్నారు .

# ఘనంగా కాటమయ్య, ముత్యాలమ్మ బోనాలు



**చింతపల్లి,ఫిబ్రవరి 25,మన సాక్షి:**

చింతపల్లి మండల పరిధిలోని సాయి రెడ్డిగూడెం గ్రామంలో గ్రామ శివారులోని కొలువు తీరిన గ్రామ దేవతలైన శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామికి గురువారం రాత్రి ఘనంగా కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో, కాటమయ్యకు బోనాలు, ముత్యాలమ్మకు బోనాలు భక్తిశ్రద్ధలతో మహిళలు శుక్రవారం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంట పండుగ వాతావరణం కనిపించింది. కాటమయ్యకు, అమ్మవారికి ప్రతి ఏట బోనాలు సమర్పించే కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం కూడా గ్రామ ప్రజలు భక్తుశ్రద్ధలతో కాటమయ్యకు, ముత్యాలమ్మ అమ్మవారికి. బోనాలు ఎత్తుకొని నూతన వస్త్రాలు సమర్పించి భక్తులు మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయి రెడ్డిగూడెం మాజీ సర్పంచ్ కేశగొని రవీందర్ గౌడ్ గ్రామ పెద్దలు బాల్ జంగయ్య గౌడ్, బాదేపల్లి నిరంజన్ గౌడ్, గౌడ సంఘ అధ్యక్షులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బొల్లారం కార్మెల్ మాత పండుగ



**గుర్రంపోడు, ఏప్రిల్ 25, మన సాక్షి:**

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం గుర్రంపోడు మండలం బొల్లారం గ్రామ అంబేద్కర్ యూత్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై కార్మెల్ మాత పండుగ ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న తదనంతరం ఎఫ్.ఆర్ సురేష్. యస్.సి.జె విచారణ గురువు, ఎఫ్.ఆర్ సురేష్ చౌటుప్పల్ స్కూల్ ప్రిన్సిపాల్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. పాండన్న మాట్లాడుతూ ప్రేమ,కరుణ గల కార్మెల్ మాతని మనం ఆరాధించాలని, మన కార్మెల్ మాత మన కష్ట,నష్టాలను తీరుస్తుందని చెప్పారుతదనంతరం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న పిలుపు మేరకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి,మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి,గుడి పెద్దలు కె.రాములు,జంగాల రామ్మూర్తి,జి.ఆనంద్,జంగాల ఆనంద్,టీం మెంబర్స్ జంగాల పురుషోత్తం,మాదరి బాలరాజు, జంగాల సతీష్,జంగాల శ్రావణ్, మాదరి సునీల్, జంగాల వినోద్, జంగాల శ్రీకృష్ణ,బొల్లారం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్ పనులు పరిశీలించిన జిల్లా ఎస్పీ

**చిట్యాల,ఏప్రిల్ 25,మన సాక్షి :**



నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలో నేషనల్ హైవే పై రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల కై పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి పై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ వద్ద పనులను పరిశీలించి రహదారి పైన వచ్చే వాహనదారులకు, పాదచారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా సులువుగా వెళ్ళే విధంగా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అధికారులకు తగు సూచనలు చేశారు. పనులను వేగ వంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, చిట్యాల సీఐ నాగరాజు. ఎస్. ఐ ఎన్.ధర్మా తదితరులు పాల్గొన్నారు.

# మారేమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

**రామసముద్రం,ఏప్రిల్ 25,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో వెలిసిన గ్రామదేవత మారేమ్మ ఆలయంలో శుక్రవారం పర్వదినం రోజున ఆలయం ముఖ ద్వారం దగ్గర పచ్చని తోరణాలు కట్టి ఆలయ శుద్ధి చేసిగ్రామ దేవత మారేమ్మ కి పలురకాల పుష్పాలు, వేపాకుతో అలంకరణ చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అర్చన లు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు . అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పూజారి కృపాకర భక్తులకు అమ్మ వారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. శుక్రవారం రాత్రి అమ్మ వారి ఆలయంలో భజన కార్యక్రమం నిర్వహించారు.

# నల్ల రిబ్బన్లతో నమాజ్ చేసిన ముస్లింలు

**కంగ్టి , ఏప్రిల్ 25, మన సాక్షి :**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని అబిజ్ మసీదులో శుక్రవారం ముస్లింలు నల్ల రిబ్బన్లు భుజానికి కట్టుకొని నమాజ్ చేశారు. ఎంఐఎం అధినేత హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ పిలుపుమేరకు కాళశ్మీర్లోని పహల్లాంలో ఉగ్రవాదుల దాడికి నిరసనగా ప్రదర్శన చేసినట్లు నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు మోహిత్ పటేల్ తెలిపారు. ఉగ్రవాదుల దాడిలో మరణించిన టూరిస్టుల కుటుంబాలకు తీవ్ర సంతాపం ప్రకటించారు. ప్రార్థనల అనంతరం హిందూస్తాన్ జిందాబాద్, పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ నిరసన తెలిపిన ముస్లింలు. ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మొహీద్ పాటేల్ పేర్కొన్నారు.

# దేశ వ్యతిరేక శక్తులను తరిమికొట్టాలి

చింతపల్లి,ఏప్రిల్ 25,మన సాక్షి:



హిందూ ధర్మపరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని,దేవాలయాల అభివృద్ధికి కోసం సహాయ సహకారాలు అందిస్తూ, భారతదేశ సంస్కృతి సాంప్రదాయ సనాతన ధర్మాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు ముందుకు నడుచుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ప్రకాష్ రెడ్డి, మాజీ ఓబీసీ సెల్ కమిటీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. శుక్రవారం చింతపల్లి మండల పరిధిలోని మోదుగుల మల్లేపల్లి గ్రామాల్లో శ్రీ శ్రీ కూర్మాచల సీతారామచంద్రమూర్తి వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాల లో భాగంగా రథోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై గుట్టపై స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మోదుగుల మల్లేపల్లి గ్రామంలో పురాతనమైనటువంటి ఈ దేవాలయాన్ని నూతన దేవాలయ నిర్మాణం కోసం దేవాదాయ శాఖ దృష్టికి తీసుకువెళ్లి రెండు సంవత్సరాలలో పూర్తి చేసేందుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని వారు పేర్కొన్నారు. శ్రీరామచంద్రుడు పరిపాలించిన ఈ రామ రాజ్యంలో రాక్షస మూకలు చేరి మన హిందువులపై దాడులకు పూనుకొని అమాయకులైన భారత పర్యాటకులపై జె మ్మూ కాశ్మీర్ పహల్గామాలో విచక్షణారహితంగా కాల్పులు జరిపి అమాయకులను పొట్టన పెట్టుకున్న దేశద్రోహులను బిజెపి ప్రభుత్వం చీల్చి చెండాడుతుందన్నారు. ప్రపంచంలో 126 దేశాలలో క్రిస్టియన్ కు సంబంధించిన దేశాలు ఉన్నాయని, ముస్లిం దేశాలు 54 ఉన్నాయని హిందువులకు కేవలం ఏకైక భారతదేశం మాత్రమే ఒకటే అన్నారు. ఒక హిందువు అని రెడ్డి అని, కమ్మ, బీసీ, ఎస్సీ అని చూడకుండా ఉగ్రవాదులు ఒక హిందువు అని తెలిసి తలపై తుపాకులతో కాల్చివేశారని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి గోపిడి అనిల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సమ్మిడి విజయరామ్ రెడ్డి ,గిరిజన సంఘ రాష్ట్ర నాయకులు కేతావత్ లాలు నాయక్ ఓబీసీ సెల్ జిల్లా నాయకులు దావా శైలజ శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, బీజేవైఎం నాయకులు శేషు, ఎం మల్లేపల్లి మాజీ సర్పంచ్ మర్ల వెంకటయ్య, పీకే మల్లేపల్లి మాజీ సర్పంచ్ కొప్పుల అమర్నాథ్ గౌడ్, శివ, క్రాంతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిద్ధం కావాలి

దేవరకొండ,ఏప్రిల్ 25,మన సాక్షి :




బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై మే 20న 11 కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ నారాయణ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శుక్రవారం సిఐటియు దేవరకొండ నియోజకవర్గం స్థాయి ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో యాదగిరి అధ్యక్షతన ఆధ్వర్యంలో టీటీడీ కల్యాణ మండపంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ మే1న ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని మండలంలో అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ మేడే అమరవీరుల స్ఫూర్తితో వారు సాధించిన హక్కులపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడికి వ్యతిరేకంగా మే 20న 11 కేంద్ర కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఫెడరేషన్లు దేశవ్యాప్తంగా చేస్తున్న సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల. వెంకటయ్య, జిల్లా నాయకులు ఒడపల్లి యాదగిరి నాగటి నాగరాజు బిజిలి లింగయ్య రమావత్ జోహార్ లాల్ దుబ్బ బుర్రయ లింగంపల్లి లాలయ్య రామవతు బోడియ నాయక్ కన్వర్సింగ్ సిహెచ్ ముత్యాలు ఎడ్ల కాశయ్య పంబాల శీను. ఆదిరాల రవి అన్యపాక కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సీట్ల కోసం పేద విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

రామసముద్రం,ఏప్రిల్ 25,మన సాక్షి:



అన్నమయ్య జిల్లా మండలంలోని ప్రైవేట్ ఎయిడెడ్ స్కూళ్లలో 2025-26 విద్యా సంవత్సరానికి పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్ల కేటాయింపు కోసం తల్లిదండ్రులు దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈఓ హేమలత తెలిపారు. ఈ దరఖాస్తు ప్రక్రియ ఈనెల 25 నుండి మే 15 వరకు కొనసాగుతుందని పాత్రత కలిగిన విద్యార్థులుహెచ్ ఎస్ ఈ ఏపీ గవర్నమెంట్ ఇన్ .హెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎం ఈ ఓ హేమలత తెలిపారు.

# ఉగ్రవాదుల దాడికి నిరసనగా కాంగ్రెస్ క్రొవత్తుల ర్యాలీ

సూర్యాపేట,ఏప్రిల్ 25,మన సాక్షి:




జమ్మూ-కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, జిల్లా మహిళ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు పేర్కొన్నారు. ఉగ్రవాదుల దుర్మార్గపు చర్యకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీగా బయలు దేరి నిరసన ప్రదర్శన నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కొవ్వొత్తులతో అమరులైన వారి ఆత్మశాంతికి మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం చేతగానితనం కారణంగానే ఉగ్రదాడులు జరుగుతున్నాయని ఆక్షేపించారు. ఉగ్రవాదులు ఎక్కడో దాక్కొని అమాయకులైన ప్రజల పైన తుపాకీ తూటాలు ఎక్కు పెట్టడం నీతిమాలిన చర్య అని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్లో శాంతిభద్రతలను పునరుద్ధరించామన్న మోడీ, అమిత్ షా ప్రచారం బూటకమని తేలిపోయిందన్నారు. పెహల్గామ్‌లో ఉగ్రదాడిలో మరణించిన వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహీం, కరిముల్లా జావిద్ బేగ్, పొలగాని బాలు గౌడ్,చింతమళ్ళ రమేష్, అన్నమయ్య రాము, సిద్దిక్,బొడ్డు సాయి,కస్పరాజు రమేష్,కోడి శివ యాదవ్,మద్దే బోయిన శ్రీనివాస్, రవి, వెంకన్న, తిరుమలేష్, బొజ్జ సంజయ్,ఆలేటి మాణిక్యం,నాగుల వాసు, అయూబ్ ఖాన్, పందిరి మల్లేష్, పిడమర్తి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలి

దేవరకొండ,ఏప్రిల్ 25,మన సాక్షి:




జమ్మూకాశ్మీర్ లోని పెహల్గామ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడి మానవత్వానికి మాయని మచ్చ అని.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలని జమియత్ ఉలేమా నేత మహ్మద్ ముఫ్తి జావిద్ హుస్సేన్, ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో స్థానిక మక్కా మస్జీద్ చౌరస్తా వద్ద పెహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ ముస్లిం లు పెద్ద ఎత్తున మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాశవిక దాడిని తీవ్రంగా ఖండించారు అన్నారు. అమాయక పౌరులను హతమార్చడం దారుణం అన్నారు. దేశం పై దాడి జరిగి ఓ వైపు తల్లడిళ్లుతుంటే.. మరో వైపు దీన్ని రాజకీయ ఉనికి కోసం కొందరు వాడుకోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఉగ్రవాదానికి మతం ఉండదని ఏవరు ఇలా చేసిన క్షమించరానిదని. ఇస్లాం శాంతికి చిహ్నాం అని.. ఖురాన్ ప్రవచనాల్లో శాంతి.. ప్రేమ దాన ధర్మం మాత్రమే నేర్పబడుతాయని పేర్కొన్నారు. ఉగ్రవాదుల దాడిలో మరణించిన మన ఆత్మీయ కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా సంతాపం ప్రకటించారు. ఇలాంటి ఘాతుకానికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఫరూఖ్ మౌలానా, సయ్యద్ మాజీద్ మౌలానా, మహ్మద్ రహత్ అలీ, మహ్మద్ ఇలియాస్ పటేల్, మహ్మద్ ఖాజా మైనొద్దీన్, మాజీ కౌన్సిలర్లు తౌఫిక్ ఖాద్రి, యండి ఇల్యాస్, మహ్మద్ ఉమేర్, కలిమ్ అన్సారీ, సయ్యద్ మొయిన్ పాషా, మహ్మద్ రషీద్, ఫహీమ్ బాబా, ఫయాజ్, అకీఫ్, సాజీద్, సత్తార్, అతీక్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ ఎదుట 9 మంది బైండోవర్



రామసముద్రం,ఏప్రిల్ 25,మన సాక్షి:

అన్నమయ్య జిల్లా మండలంలోని పలు గ్రామాలకు చెందిన 9 మంది నిందితులు పార్వతమ్మ, సునీల్ బాబు,భాను ప్రకాష్, పవిత్ర, మంగమ్మ, వెంకటరమణ, మంజుల, రవి, బోయకొండ లను శుక్రవారం స్థానిక తహసీల్దార్ నిర్మలాదేవి ముందు హాజరు పరిచి, బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై జబీ ఉల్లా తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వారిని కర్ణాటక మద్యం అమ్మకుండా ఉండి సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఆమె సూచించారు. లేని యెడల జరిమానా లేదా జైలు శిక్ష ఉంటుందని తహసీల్దార్ నిర్మలాదేవి తెలిపారు.

# మలేరియా నివారణకై అవగాహన ర్యాలీ

కంగ్టి, ఏప్రిల్ 25, మన సాక్షి :




ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కంగ్టి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది మలేరియా నివారణ పై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీని డాక్టర్ నాగమణి ప్రారంభించారు ఈ సందర్భంగా సిబ్బందితో మలేరియా అంతం మనతో అంటూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డాక్టర్ నాగమణి మాట్లాడుతూ అనాఫిలిస్ అనే ఆడ దోమలు కుట్టడం వల్ల మలేరియా జ్వరాలు వసాయని అన్నారు. వ్యాధి సోకిన వారికి వణుకుతో కూడిన తీవ్రమైన చలి జ్వరం, వాంతులు, చెమటలు పోయుట, తలనొప్పి, ఒళ్ళు నొప్పులు లక్షణాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సుభాష్,రాజు, సంగమేష్, రేణుక, స్టాఫ్ నర్స్, విజయ, సంగీత, పార్వతి, చంద్రబాబు, కమల, ఆశ వర్కర్లు ఉన్నారు.

# వార్షిక బ్రహ్మోత్సవాలు..క్రికెట్ క్రీడలు

చింతపల్లి,ఫిబ్రవరి 25,మన సాక్షి:



చింతపల్లి మండల పరిధిలోని మోదుగుల మల్లెపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ కూర్మాచల సీతారామ చంద్రమూర్తి వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా గత రెండు రోజుల నుండి గ్రామంలో ఎంఎంపి ఎల్ సీజన్ -1క్రికెట్ టోర్నమెంట్ను ఆ గ్రామానికి చెందిన ముద్దం మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ క్రీడలో రెండు టీములు పాల్గొన్నప్పటికీ ఎంఎంపి రైజర్స్ టీం ఈ క్రీడలో విజేతగా నిలిచింది. మొదటి బహుమతి 11,111 రూపాయలు, ఫీల్డ్ మెమొంటో, ముద్దం మల్లేష్ గౌడ్ అందించగా, ద్వితీయ బహుమతి బి. యుగేందర్ 5116 విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా క్రికెట్ కిట్టు ను కందు జంగయ్య స్పాన్సర్ చేశారు. మిగతా విన్నర్స్ కు టీ జంగయ్య మెమొంటోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు ఏం రవికుమార్, కె. శివ గౌడ్, క్రీడాకారులు క్రాంతి రెడ్డి, గిరిబాబు, జె శ్రీనయ్య, పి శివకుమార్, జి చింటూ, జి గణేష్, గడిగ సురేష్, గురుగంటి శేఖర్, మద్దెల లతీఫ్, వనం శివ, బట్టు చరణ్, గండు నరేష్, గండు జస్వంత్, ఎస్ శివ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనాధునికి పుష్పాలకరణ సేవ



సూర్యాపేట రూరల్ ,ఏప్రిల్ 24, మన సాక్షి:

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం అర్చకులు ముడుంభై రఘువరన్ ఆచార్యులు స్వామిని ప్రత్యేకంగా అలంకరించి తదుపరి అష్టోత్తర శతనామావళి చేసారు. అర్చకుడు మాట్లాడుతూ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు,అలంకరణ నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించి తరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# సొంత ఊరికి వెళ్లే ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

గుర్రంపోడు, ఏప్రిల్ 25, మనసాక్షి :



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం ప్రజలు వేసవి సెలవు దినాలలో సొంత ఊరికి మరియు టూర్లకి వెళ్లే వారు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ మధు తెలిపారు. ముందుగా వారి ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు అనగా బంగారం వెండి ఆభరణాలు, నగదును సాధ్యమైనంతవరకు బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోగలరు లేదా మీ వెంట తీసుకెళ్లాలి. ఇంటికి తాళాలు వేసి డోర్ కర్టెన్ కవర్ చేసేటట్లు ఉంచాలి. ఇంటి లోపల ఒక లైటు వేసి ఉంచగలరు. మీ ఇంటి చుట్టుపక్కల వారిని మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పాలి. మీ ఇంటికి సీసీటీవీ కెమెరాలు అమర్చుకొని వాటిని ఫోనుకి అనుసంధానం చేసి అప్పుడప్పుడు చూస్తూ ఉండాలి. ఒకవేళ మీ వెంట బంగారు ఆభరణాలు తీసుకెళుతున్నట్లయితే బస్సులు ఎక్కేటప్పుడు రద్దీ లేని బస్సుల్లో వెళ్లడానికి ప్రయత్నం చేయాలి. బస్సులు ఎక్కేటప్పుడు ఎవరైనా గుర్తు తెలియని మహిళలు బురకాలు వేసుకుని గాని, సాదా దుస్తుల్లో గాని ఉండి మిమ్మల్ని ఎక్కేటప్పుడు గాని దిగేటప్పుడు గాని అటు ఇటు తోయడం గాని , మీ వెంట కూర్చున్నప్పుడు మీ దృష్టి నీ మరల్చి బ్యాగులు నుండి పర్సులో నుండి దొంగిలించే అవకాశం ఉన్నది కావున జాగ్రత్త వహించగలరు. గేటు తాళాలు లోపల వైపు నుంచి వేసుకోగలరు, ఎట్టి పరిస్థితుల్లోనూ బయటవైపు వేయకూడదు. మీ వాహనాల తాళపు చేతులను ఇంటి లోపల కనిపించకుండా దాచగలరు. మీరు ఊరికి వెళుతున్నట్లయితే అటు సమాచారాన్ని పోలీస్ స్టేషన్లో ఇవ్వగలరు. అలాగే ఎండాకాలం ఆరు బయట పడుకునే వారు వారి ఇంటికి తాళం వేసి పడుకోగలరు. గుర్తుతెలియని వ్యక్తులు గ్రామాలలో సంచరించినట్లయితే వెంటనే సమాచారాన్ని గుర్రంపోడు పోలీసువారికి తెలియజేయాలన్నారు.

# జైలులో ఖైదీలకు అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయి

నల్లగొండ,ఏప్రిల్ 25 ,మన సాక్షి:



నల్గొండ జిల్లా జైలులో ఖైదీలకు అన్ని వసతులతో పాటు, జైలు పరిశుభ్రంగా ఉందని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ తెలిపారు. ఒకరోజు నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా జైలును సందర్శించారు. జైలులోని అన్ని బ్యారక్స్ ను, వంటగదిని, ఖైదీలకు పెట్టే ఆహార పదార్థాలను, భోజనాన్ని అన్నిటిని పరిశీలించారు. అంతేకాక ఖైదీలతో మాట్లాడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలు బయట మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా జైలులో సుమారు 177 మంది ఖైదీలు ఉన్నారని, అందులో 21 మంది మహిళా ఖైదీలు ఉన్నట్లు తెలిపారు. జైలులో సౌకర్యాలన్నీ పరిశీలించడం జరిగిందని, అన్ని బ్యారక్స్ ను పరిశీలించానని, అధికారుల ప్రవర్తన, సౌకర్యాలు, తదితర వివరాలగురించి ఖైదీలతో మాట్లాడి తెలుసుకోవడం జరిగిందని, జిల్లా జైలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా, నిబంధనల ప్రకారం ఖైదీలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని,ముఖ్యంగా ఖైదీలకు భోజనం ,ఇతర సౌకర్యాలు బాగున్నాయని ,వంటగది బాగుందని , జైలులోఎలాంటి ఇబ్బందులు లేవని చెప్పారు. ఖైదీల నుండి ఎలాంటి ఫిర్యాదులు లేవని తెలిపారు. ఖైదీలలో కొంతమంది నైపుణ్యం కలిగిన వారు ఉన్నారని తెలిపారు. నియమ , నిబంధనల ప్రకారం జిల్లా జైలును బాగా నిర్వహిస్తుండడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ కు జిల్లా జైలు సూపరింటెండెంట్ ప్రమోద్ జైలులో ఖైదీల వివరాలు ,సౌకర్యాలు, ఏర్పాట్లు, తదితర వివరాలను తెలియజేశారు. ఖైదీల సంక్షేమంలో భాగంగా వారి కోసం చేపట్టే కార్యక్రమాలను వివరించారు .జిల్లా జైలర్ బాలకృష్ణ ఉన్నారు. అంతకు ముందు ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ కు నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, డిఎస్పి శివరామిరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు పూల మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో ధాన్యం కొనుగోలు, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అందిస్తున్న సేవలు, సంక్షేమ హాస్టల్ల ద్వారా అందిస్తున్న సేవలు, ఇతర కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అడిషనల్ ఎస్పీ రమేష్ ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి , డి.ఎస్.పి శివరాంరెడ్డి, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు వీరి వెంట ఉన్నారు.

# కంగ్టి లో ప్రభుత్వ పాఠశాలలో వేసవి శిబిరం ప్రారంభం



కంగ్టి, ఏప్రిల్ 25, మన సాక్షి :

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిబిరాన్ని మండల విద్యాధికారి రహీమొద్దీన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కోసం ఈ వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ శిక్షణలో విద్యార్థులకు సంగీతం, డ్రాయింగ్, వ్యక్తిత్వ వికాసం , కుట్లు, అల్లికలు, చదరంగం, కథలు, యోగ ధ్యానం తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, అంబాజీ, ఎండి అయూబ్ ఉన్నారు.

# కేరళ హై స్కూల్ పూర్వ విద్యార్థులకు సన్మానం

మల్లాపూర్, ఏప్రిల్ 25, మన సాక్షి:



మల్లాపూర్ మండలంలోని కొత్త దామరాజు పల్లి కేరళ హై స్కూల్లో విద్యాభ్యాసం చేసి ఇంటర్ లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన పూర్వ విద్యార్థులకు కేరళ హై స్కూల్ ప్రిన్సిపాల్ సీబీ అనిల్ సింగ్,కరస్పాండెంట్ సీనా లు ఘనంగా సన్మానించారు. కేరళ హై స్కూల్ లో విద్యాభ్యాసం చేసిన కాటిపల్లి సాహిత్య రెడ్డి ఎంపీసీ విభాగంలో 992 మార్కులతో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో రాష్ట్ర స్థాయి లో ర్యాంకు సాధించింది. అలాగే మామిడాల. రవళి 990 మార్కులు సాధించింది. ఇంటర్ మొదటి సంవత్సరం లో మామిడల లిఖిత ఎంపీసీ విభాగంలో 463 మార్కులు సాధించింది. ఉన్నత ప్రతిభ కనబరిచి,మంచి మార్కులు సాధించి,పూర్వ పాఠశాలలకు మంచి పేరు సాధించిన విద్యార్థులకు సన్మానించడం సంతోషకరంగా ఉందని అనిల్ సింగ్ అన్నారు.

# దాడి చేసిన ఉగ్రవాదులను అంతమొందించాలి

**దేవరకొండ,ఏప్రిల్ 25,మన సాక్షి :**

కేంద్ర ప్రభుత్వం నిఘా సంస్థల వైఫల్యం కారణంగానే కాశ్మీర్ లోని పహాల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసారని,పోలీస్ మారు వేషంలో వచ్చి విచక్షణారహితంగా పర్యాటకులపై బుల్లెట్లతో దాడులు చేసిన పాకిస్తాన్ ప్రేరేపిత లస్కరే తోయిబా ఉగ్రవాదులను అంతమొందించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం దేవరకొండ లో స్థానిక పల్లా పర్వత్ రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయం నుండి పట్టణంలోని ప్రధాన రహదారిపై కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఉగ్రదాడిలో మరణించిన భారత పౌరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ చనిపోయిన వారికీ కోటి రూపాయలు, గాయపడిన పౌరులకు 25 లక్షల నష్టపరిహారాన్ని కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు. ఈ కొవ్వొత్తుల ప్రదర్శన ర్యాలీలో సిపిఐ దేవరకొండ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి,జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి, వల్లమల్ల ఆంజనేయులు, మైనోద్దీన్, జూలూరి వెంకట్రాములు, జ్యోతి బస్, తోటపల్లి నగేష్, కిన్నెర యాదయ్య, కందుకూరి శ్రీను ,ఏషామోని మల్లేష్,పల్లె మధు, సైదులు, లింగమయ్య, వెంకటయ్య,పగిల్ల బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో క్రొవత్తుల ర్యాలీ:** దేవరకొండ పట్టణంలో ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్నా ఐబీ సెంటర్ నుండి బస్టాండ్ వద్ద ఉన్నా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వత్తుల నిరసన ర్యాలీ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో ని పెహల్గావ్ వద్ద పర్యాటక్కులపై ఉగ్రవాదులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 30మందిని పొట్టన పెట్టుకున్న ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, వారిని వెంటనే శిక్షించాలని భారత ప్రభుతవాన్ని డిమాండ్ చేశారు. కాల్పుల్లో అమరులైన వారికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి వెంకటయ్య,నీరసమెట్ల సుందరయ్య, పొట్టేపాక మురళి కృష్ణ, అరేకంటి ఎసయ్య, ఎర్ర కృష్ణ జాంభవ్, పంది శ్రీరాములు, జగదీష్, పొట్ట ప్రభు, అంకూరి శివ,ఎర్ర విజయ్, ఎర్ర ఆంజనేయులు, కొమ్ము రాజశేఖర్, చాట్ల ప్రశాంత్,ఉదయ్, నవీన్,నాని, వంశీ, విజయ్,అరుణ్,లింగం, చెన్నయ్య,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టవద్దు: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 25, మన సాక్షి :**



నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ యోగేష్ గౌతమ్ హెచ్చరించారు. ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సామాజిక మధ్యమాలను వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉంటారని, ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు.

# హిందువుల పై ఉగ్రవాదుల దాడి హేయనీయం



**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 25, మన సాక్షి :**

పహల్గావ్ లో సామాన్య యాత్రికులపై మూకుమ్మడి ఉగ్ర దాడి చేసి అమానవీయంగా ప్రజలను చంపడం హేయమైన చర్య అని శక్తి పీఠం వ్యవస్థాపకులు స్వామి శాంతా ఆనంద్ పురోహిత్ పేర్కొన్నారు. హిందువులను లక్ష్యంగా చేసుకుని హిందువులపై దాడి చేసి చంపడం దారుణమన్నారు. ఇట్టి ఉగ్రవాద దాడులను శక్తి పీఠం తీవ్రంగా ఖండిస్తుం దన్నారు.అంతకుముందు శక్తి పీఠం నుండి సెంటర్ చౌక్ వరకు ఉగ్రదాడులను నిరసిస్తూ శాంతియుత నిరసన ర్యాలీని చేపట్టారు.ఉగ్రదాడుల్లో ప్రాణాలు కోల్పోయిన హిందూ సోదరులకు శ్రద్ధాంజలి ఘటించారు.మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి రెండు నిమిషాల పాటు మౌనాన్ని పాటించారు.ఇట్టి కార్యక్రమములో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు , భజనా మండలి సభ్యులు , మహిళా కమిటీ సభ్యులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 25,మన సాక్షి:**

మాదాపూర్ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం పద్మావతి ఆర్ట్స్ అకాడమీ సూత్ర ఇన్స్టిట్యూట్ అఫ్ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో గురువు క్రాంతి కిరణ్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, పుష్పాంజలి, హిమగిరితనయే, జతిస్వరం, మూషిక వాహన, రామాయణ శబ్దం, బృందావన నిలయేహ్, నమశ్శివాయతే, చక్కని తల్లికి, దశావతరాలు మొదలైన అంశాలకి సహస్ర, లక్ష్మి అమూల్య, అదితి, దేవంశీ, చర్విత, పర్ణిక, ప్రద్యుతి, వణ్మయి, వీక్షిత్ , వినమ్ర, విశాఖ, క్షిరాజా, ఆరాధ్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ఓల్డ్ ఏజ్ హెూమ్,చిల్డ్రన్స్ హెూమ్ ఆకస్మిక తనిఖీ

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 25, మన సాక్షి :**



జిల్లా కేంద్రంలోని బారం బావి దగ్గర ఉన్న చిల్డ్రన్స్ హెూమ్ మరియు ఓల్డ్ ఏజ్ హెూమ్ లను శుక్రవారం సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిల్డ్రన్స్ హెూమ్ లో హాజరు పట్టికను పరిశీలించారు. ఆహార దిన పట్టికను అడిగి వసతులను, హెూమ్ లో పనిచేస్తున్న స్టాఫ్ మెంబర్స్ డైలీ వస్తున్నారా వాళ్ళ డ్యూటీస్ కరెక్ట్ చేస్తున్నారా డ్యూటీస్ లో ఉన్న స్టాఫ్ మెంబెర్స్ డ్యూటీలో ఉన్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆహార ధాన్యాల నాణ్యత మరియు త్రాగు నీరు, పరిశుభ్రత, రిజిస్టరు లను, సీసీటీవీ పోటేగినిలను, మూవ్మెంట్ రిజిస్టట్, ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్ తీసుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము సంబంధించిన వాళ్ళకు పనులు అప్పచెపుతున్నారా లేదా తగిన రిజిస్టర్లు పరిశీలించారు. సంబంధిత అధికారి చేత పర్మిషన్ తీసుకోని రిజిస్టటర్స్ వ్రాయాలని అన్నారు. స్టాక్ ప్రతి రోజు ఎంట్రీ చెయ్యాలని, స్టాక్ రిజిస్టార్ ప్రకారం ఎంట్రీ ఉన్నాయా లేదా అని పరిశీలించారు. వృద్ధుల ఆహార దినపట్టికను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం వారు ఇచ్చిన మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా, ప్రతి రోజు తాజా కూరగాయలు కొనుగోలు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఎప్పటికప్పుడు టాబ్లెట్స్, సిరాఫ్ లు ఎక్సపైరీ డేట్ చూసుకోవాలన్నారు. బెడ్ షిట్స్, రూమ్స్, బాత్రూమ్, వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. ఏలాంటి వస్తువులు తీసుకున్న తగిన బిల్లులు తీసుకొని రిజిస్టర్ లో ఎంటర్ చేయాలన్నారు. మీ సొంత తల్లిదండ్రుల్లాగా మరియు ఇంటి లాగా చూసుకోవాలని పని చేసే సిబ్బందికి ఆదేశింశారు. సిబ్బందితో మాట్లాడుతూ చిల్డ్రన్స్ మరియు వృద్ధులను పై అన్ని విధాలుగా 24 గంటలు అందుబాటులో ఉండి వాళ్లకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సొంత ఇంటి వాళ్ళ మాదిరి చూసుకోవాలని సిబ్బందినీ ఆదేశించారు.

# ఫోటో గ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 25, మన సాక్షి:**

జిల్లా కేంద్రంలోని కురువ గేరి కి చెందిన బోయ రవికుమార్ కుటుంబానికి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సరాఫ్ నాగరాజ్ శుక్రవారం ఆయన కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అధిక రక్తపోటు తో బ్రెన్ స్ట్రోక్ రావడం తొ కార్పొరేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్నాడని, ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఉన్నదని తెలుసుకొని రవికుమార్ ను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసినట్లు సరాఫ్ నాగరాజ్ తెలిపారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ధైర్యాన్ని ఇచ్చారు. స్థానిక శాసన సభ్యురాలు వ్యక్తిగత సహాయకుడు ఫొటో గ్రాఫర్ బొయ రవి కుమార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అని, కుటుంబనికి అండగా ఉంటా మన్నారు. స్థానిక శాసన సభ్యురాలితో మాట్లాడి రవి కుటుంబానికి ఆర్థిక సహాయం అందేటట్లు చేస్తామని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి, కాంగ్రెస్ యువజన జిల్లా అధ్యక్షుడు కొట్ల మధుసుదన్ రెడ్డి, సతీష్ గౌడ్ అడ్వకేట్, ఆర్టీవో జిల్లా డైరెక్టర్ పోషల్ రాజేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొయ శరణప్ప, మాజీ కౌన్సిలర్ బొయ రమెష్, మాజీ కౌన్సిలర్ బి. మారుతి, కొనంగేరి జనార్ధన్, వెంకటేష్ ఉన్నారు.

# దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**ధర్మారం, ఏప్రిల్, 25: మన సాక్షి:**




ధర్మారం మండల కేంద్రంలో ని పాత బస్టాండ్ ఆంజనేయ విగ్రహం నుండి అంబేద్కర్ చౌరస్తా వద్దనుండి, గాంధీ విగ్రహం వరకు, నిరసన ర్యాలీలు కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు, ఈ కార్యక్రమంలో ధర్మారం వర్తక సంఘ మరియు సనాతన ధర్మం ప్రచార సమితి ధర్మారం పట్టణంలోని అన్ని వర్తక సంఘాల ఆధ్వర్యంలోఈ యొక్క కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి సభ్యులు ఇ ప్పలపల్లి సురేందర్, సిరిపురం సత్యనారాయణ,కాడే సూర్య నారాయణ,దేవి జనార్ధన్, ఇందు లో భజన భక్తి మండలి సభ్యులు దేవి రాజలింగం, మైనార్టీ కమిటీ సభ్యులు, లైన్స్ క్లబ్ అధ్యక్షులు మరియు సభ్యులు, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు గుమ్మడి శివకృష్ణ, పూ స్కోరి రామారావు, దేవి లావణ్య, పిట్టల స్వరూప, పాలకుర్తి రాజేశం గౌడ్, కరేటి వేణు, ఎండి అషు, ఎండి ముజాహిద్, ఎండి ఆఫీస్, మెడవేణి శ్రీనివాస్, చందన వేణి లక్ష్మణ్, నూనె సత్యనారాయణ (అడ్వకేట్ ) నాడెం శ్రీనివాస్, బొమ్మవారపు వేణుగోపాలరావు, ఎలగందుల అశోక్ పాల్గొన్నారు.

# తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే పంపించాలి: ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**కొల్చారం, ఏప్రిల్ 25,మన సాక్షి:**

కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే లారీల ద్వారా రైస్ మిల్లులకు తరలించి కాళీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం రాంపూర్ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని , పైతర, కోనాపూర్, ఏటిగడ్డ మాందాపూర్ గ్రామాలలో రంగంపేట ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రంగంపేట సొసైటీ చైర్మన్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్ తో కలిసి శు క్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం యాసంగిలో రోగాల బారిన పడి వరి ధాన్యం దిగుబడి తక్కువగా వచ్చిందని, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 10 రోజులైనా తూకం సాగకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని లారీలు పంపించి ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు పంపించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహమ్మద్ గఫర్ మియా,ఎంపీడీఓ రఫీక్ ఉన్నిసా, మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, ఏఈఓ లు రోజా, అంబికా కొల్చారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, మండల యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, బిఆర్ఎస్ నాయకులు రవితేజ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు పెరోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, సి డి సి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ మోత్కు మల్లేశం,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆరే రవీందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంతోష్ కుమార్, వెల్మకన్నే ఎల్లేశం సీఈఓ నవీన్, సొసైటీ సిబ్బంది ఊరడి బీరప్ప, శ్రీనివాస్, జంగం రాజశేఖర్, దుర్గేష్, చిట్యాల యాదయ్య, బోయిని ఆంజనేయులు, గౌరీశంకర్, సిద్ధి రాములు, బాగారెడ్డి, జంగిటి పోచయ్య, కిష్టాపూర్ నాగరాజ్, చిట్కుల సురేష్, తలరీ దుర్గేష్, టేక్మాల్ నాగరాజు, ఉసికే సుధాకర్,నీలకంటి ప్రసాద్,శంకర్, సాయినాథ్ రెడ్డి, కుమ్మరి బుమేష్, ఐకెపి ఎపిఎం సుశీల్వ, సీసీ సబిత, పంచాయతీ కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలుగుబంటి దాడి..మహిళకు గాయాలు..!

**భీంగల్,ఏప్రిల్ 25,మన సాక్షి:**

భీంగల్ మండలం రహత్ నగర్ గ్రామానికి చెందిన మహిళపై ఎలుగుబంటి దాడి చేసింది. కుటుంబ సభ్యుల వివరాలు.. గ్రామానికి చెందిన మంజుల శుక్రవారం తునికి ఆకు కోసం అడవికి వెళ్లగా ఎలుగుబంటి దాడి చేసింది. వెంటనే ఆమెను భీంగల్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఆర్మూర్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించినట్లు 108 అంబులెన్సు సిబ్బంది అంబదాస్, తిరుపతి చెప్పారు.

# సన్మార్గంలో నడిచేందుకు ఆధ్యాత్మికంతో పాటు క్రీడలు అవసరం



**నారాయణపేట రూరల్,ఏప్రిల్ 25, మన సాక్షి :**

చిన్నతనం నుండి సన్మార్గంలో నడిచేందుకు ఆధ్యాత్మికంతో పాటు ఆటలు ఎంతో అవసరమని బిజ్వార్ అంబాత్రయ క్షేత్ర వ్యవస్థాపకులు ఆదిత్య పరాశ్రీ స్వామి అన్నారు. శుక్రవారం బిజ్వార్ గ్రామంలోనీ అంబాత్రయ క్షేత్రం ఆవరణలో 44వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలు 25 నుంచి 27వ తేదీ వరకు మూడు రోజులపాటు జరిగే పోటీలను ఆదిత్య పరాశ్రీ స్వామి ప్రారంబించారు.ఈ పోటీలు అట్ట హసంగా ప్రారంభం అయ్యాయి.ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతు ఆధ్యాత్మికం తోనే భక్తి సన్మార్గం ఏర్పడుతుందని అన్నారు.అలాగే క్రీడలు క్రమశిక్షణ అలవరుస్తాయని దాంతో వ్యసనాలకు దూరమై ఆరోగ్యంగా ఉంచుతాయి అన్నారు. ఆరోగ్యం ఆధ్యాత్మికం తోడైతే సన్మార్గం ఏర్పడుతుందని అన్నారు.అందరూ సన్మార్గంలో నడిచి దేశభక్తి ఆధ్యాత్మికతను పెంపొందించాలని ఉపదేశించారు. ఈ క్రీడల్లో రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి 600 మంది బాలబాలికలు షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ సిహెచ్ ఐలయ్య టోర్నమెంట్ ఆర్గనైజర్ రమేష్ రిటైర్డ్ పి ఈ టి గోపాలం. పిడిలు, పి టి లు విష్ణువర్ధన్ రెడ్డి. ఆంజనేయులు మంజునాథ్ శ్రీనివాస్ పవన్ సాయి రాఘవేందర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దాడికి నిరసనగా.. బంద్ విజయవంతం చేయాలి


**మల్లాపూర్,ఏప్రిల్ 25,మన సాక్షి:**



మల్లాపూర్ జమ్మూ కాశ్మీర్లో జరిగిన సంఘటన నిరసిస్తూ ఈనెల 26 శనివారం రోజు మల్లాపూర్ మండల పరిధిలో భారతీయ జనత పార్టీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించనున్నరు.ఈ సందర్భంగా తను మాట్లాడుతూ ఈ బంద్ కు వర్తక, వాణిజ్య, విద్య, హెూటల్స్ ,కూరగాయల మార్కెట్ తదితర సంబంధించిన వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొనాలని మన భారతదేశ ఐక్యతను హిందువుల ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలని జమ్మూ కాశ్మీర్లో జరిగిన సంఘటనలో మృత్యు కుటుంబాలకు మనందరం ఇచ్చే మనోధైర్యమే ఈ బంద్ కాబట్టి ప్రతి ఒక్కరు ఈ బంద్ కు సహకరించి విజయవంతం చేయాలని కుల మతాలకు అతీతంగా బంద్ లో భాగ్యసాములు కావాలని కోరారు.

# చలో వరంగల్...పార్టీ శ్రేణులకు పిలుపు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 25, మన సాక్షి:**



భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని రెడ్డి కాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు బహిరంగ సభ విజయవంతం చేయాలి పట్టణ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి భాస్కర్ రావు హాజరై ప్రసంగించారు.27న చలో వరంగల్ సభకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో యడవెల్లి శ్రీనివాస రెడ్డి,అన్నబీమోజు నాగార్జున చారి, ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ,ఎండి.మాక్దూమ్ పాషా, మాజీద్,షెహనాజ్ బేగం, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎండి. ఇలియాస్ ఖాన్,తలకొల శ్రీధర్ రెడ్డి, సాధినేని శ్రీనివాస్ రావు, కుందూరు శ్యామ్ సుందర రెడ్డి, దినేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# భూ భారతి చట్టంతో రైతుల భూములకు భద్రత..!

**అడవిదేవులపల్లి,ఏప్రిల్ 25,మన సాక్షి:**




భూభారతి చట్టంతో రైతుల భూములకు భద్రత కల్పించండి జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన తెలంగాణ భూభారతి చట్టం భూహక్కుల రికార్డు 2025 అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ అడవిదేవులపల్లి మండలానికి మొదటిసారిగా రావడం చాలా సంతోషంగా ఉందని,నేను ఐఏఎస్ గా మొట్టమొదటి పోస్టింగ్ భద్రాచలం అటవీ గిరిజన ప్రాంతం,తరువాత నేను కలెక్టర్ అయ్యింది ములుగు జిల్లా అటవీ గిరిజన ప్రాంతమే నా బిడ్డ పుట్టింది అడవి గిరిజన ప్రాంతమేనని,అడవిదేవలపల్లి మండలానికి రావడం సంతోషంగా ఉందని అన్నారు. అడవిదేవులపల్లి మండలాన్ని మర్చిపోవడం వ్యక్తిగతంగా చాలా బాధాకరంగా ఉందని, నల్లగొండ జిల్లాకు వచ్చి 5 6 నెలలు అవుతున్న ఈ మండలాలని ఎలా మర్చిపోయాను నేనే నమ్మ లేకుండా ఉన్నానని, ఎందుకంటే మీలో తిరగడం మీలో మమేకమవడం ఎంతగానో ఇష్టమని అన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ చట్టంలోని సెక్షన్లు,వాటి వివరాలను రైతులకు వివరించారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ధరణి స్థానంలో కొత్త చట్టం తీసుకొస్తామని చెప్పి,కేవలం ఏడాది కాలంలోనే భూభారతి చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. గతంలోని బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ధరణి వ్యవస్థ వల్ల ఎన్నో అవకతవకలు చోటుచేసుకున్నాయని,రైతులకు న్యాయం జరగలేదన్నారు.

ధరణి ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని, ఇప్పుడు భూభారతితో అన్ని సమస్యలు సులభంగా పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము రెవెన్యూ శాఖ తెలంగాణ భూ భారతి కొత్త చట్టం ఆర్ఓఆర్ గురించి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొనందుకు చాలా సంతోషంగా ఉందని,డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ భారతి కొత్త చట్టాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ పొదిల శ్రీనివాస్, తాహసిల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ శేఖర్,ఎంపీడీవో మాతంగి రమేష్, మండల వ్యవసాయ అధికారి జి సరిత,ఎంఈఓ వరలక్ష్మి,ఆర్ ఐ శ్యామ్,ఏఈఓ నరేష్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ బాలు నాయక్,మండల నాయకులు బండి నాగేశ్వరరావు,బండి నరసింహారావు, గోపగాని హనుమంతు,కుర్ర అశోక్ నాయక్,పేర్ల గంగరాజు బాంబు,గుండా శ్రీను, సూర్య నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం



**నడిగూడెం ఏప్రిల్ 25,మన సాక్షి:**

భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతులకి ప్రభుత్వమే ఉచితంగా న్యాయ సహాయం అందజేస్తుందుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ తేజస్వి నంద్ లాల్ పవార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య పంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం -2025 అవగాహన సదస్సు ను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు,కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ లతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని వైఫల్యాలను గుర్తించి ఎలా పరిష్కారం చేయాలో తెలంగాణ ప్రభుత్వం అలోచించి గౌరవ ముఖ్యమంత్రి గారు ధరణి పై కమిటీ వేసి 18 రాష్ట్రాలలో పరిశీలించి నిపుణులు, రిటైర్డ్ రెవిన్యూ అధికారులు, మేధావులు, సలహాలు సూచనలు తీసుకొని ముసాయిదాను తయారుచేపించి పబ్లిక్ డోమైన్ లో పెట్టి ప్రజల నుండి అభిప్రాయాలు, సూచనలు సేకరించి అద్భుతమైన భూ భారతి చట్టం రూపొ%శీ%ధించి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రియల్ 14 రోజున భూ భారతి చట్టం గౌరవ ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించిందన్నారు. జూన్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో అమలు చేయటం జరుగుతుందని తెలిపారు.రెవిన్యూ వ్యవస్థ బలపర్చేందుకు అధికారాలు వికేంద్రికరణ చేస్తూ, భూముల సత్వర పరిష్కారం కొరకు ప్రతి గ్రామానికి గ్రామ పాలనాధికారిని నియమించటం జరుగుతుందని తెలిపారు.పాత పాస్ పుస్తకంలో భూమి ఉన్నవారికి,విస్తీర్ణం మొత్తం నమోదు కానీ వారు భూ భారతి ద్వారా సమస్యలు పరిష్కారం అయి వారి పేర్లు రికార్డులలో నమోదు చేసి పాస్ పుస్తకాలు జారీ చేస్తామని,సాదా బైనమాల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి భూ భారతి చట్టం ద్వారా భూమి హక్కులు కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ సుధీర్ ఆర్డీఓ సూర్యనారాయణ,ఎడిఎ యల్లయ్య, మండల ప్రత్యేక అధికారి సతీష్ కుమార్,తహసీల్దార్ సరిత,ఎంపిడిఓ సంజీవయ్య, పిఎసిఎస్ చైర్మన్ లు కొల్లు రామారావు,గోసుల రాజేష్, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నివాళులు



**నరసింహులపేట, ఏప్రిల్ 25, మన సాక్షి:**

పహల్ గ్రామంలో ఉగ్రవాద దాడిలో మంగళవారం భారతీయ పౌరులపై జరిగిన ఉగ్రవాది దాడికి నిరసనగా మండల కేంద్రంలో శుక్రవారం మసీదులో ముస్లిం సోదరులందరూ నల్ల బ్యాడ్జి ధరించి జమ్మ సమాజ ప్రార్థనలో పాల్గొని ప్రగడ సానుభూతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో ముస్లిం మైనార్టీ మజీద్ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్,,నరసింహులపేట మజీద్ కమిటీ అధ్యక్షుడు జావేద్, మైనుద్దీన్,తాహేర్,నయీమ్ పాషా, ఖాజా,అన్వర్,మదర్ జాఫర్,అఫ్జల్, జాని తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**నడిగూడెం,ఏప్రిల్ 25,మన సాక్షి:**



పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్వి నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాల పరిశీలన సందర్భంగా నీలం శైలజ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆమెతో మాట్లాడుతూ పునాది పూర్తి అవ్వగానే లక్ష రూపాయలు అకౌంట్ లో పడినాయా అని అడగగా లక్ష రూపాయలు వచ్చాయని యజమానురాలు సంతోషంగా కలెక్టర్ కి తెలిపారు. గ్రామంలో బేస్మెంట్ లెవెల్ పూర్తి అయిన 35 మంది లబ్ధిదారులకు వారి అకౌంట్ లో లక్ష రూపాయల బిల్లులు జమ అయినట్లు హౌసింగ్ ఏఈ జై మూర్తి కలెక్టర్ కు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, ఆర్డీఓ సూర్యనారాయణ,ఎడిఎ యల్లయ్య,మండల ప్రత్యేక అధికారి సతీష్ కుమార్,తహసీల్దార్ సరిత,ఎంపిడిఓ సంజీవయ్య, పిఎసిఎస్ చైర్మన్ లు కొల్లు రామారావు,గోసుల రాజేష్, పంచాయతీ కార్యదర్శిలు ఉమారాణి,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలి



**మిర్యాలగూడ, ఏప్రిల్ 25, మన సాక్షి:**

బిఆర్ఎస్ పార్టీ పగ్గాలు బీసీలకి ఇస్తామని ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బహిరంగ సభలో కెసిఆర్ ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 2001లో ఆవిర్భవించింది ఇప్పటికీ ఏప్రిల్ 27వ తేదీ నాటికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందనీ ఈ 25 ఏళ్లుగా టిఆర్ఎస్ పుట్టుక నుంచి నేటి వరకు ఒకే సామాజిక వర్గానికి సంబంధించిన వాళ్ళు అదేవిధంగా పిడికెడు శాతం కూడా లేనటువంటి అర శాతం లేనటువంటి వెలమ సామాజిక వర్గానికి సంబంధించిన వాళ్లే పార్టీ అధ్యక్ష పదవులు అనుభవిఅంటున్నారని, అదేవిధంగా ముఖ్యమంత్రి అవకాశం వస్తే రెండు సార్లు వారే అనుభవించారన్నారు.భవిష్యత్తులో ఒకవేళ కెసిఆర్ అధ్యక్ష బాధ్యతల నుండి తప్పుకుంటే మళ్లీ కేటీఆర్ అధ్యక్షులవుతారే తప్ప ఒక బీసీ ఎస్సీ, ఎస్టీ మైనార్టీ అవుతారా అని లింగం గౌడ్ ప్రశ్నించారు .బీసీలకు టిఆర్ఎస్ పార్టీ పగ్గాలు ఎందుకు ఇవ్వరని మేము అడుగుతున్నాం. కనీసం బీసీలకు భవిష్యత్తులో బీసీ ముఖ్యమంత్రి ఇస్తామని గాని బీసీలకు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఇస్తామని గాని బీసీలకు కనీసం వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తామని గాని ప్రకటించి తమ చిత్తశుద్ధి చాటుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య,మహేష్ గౌడ్,ఎస్.పి నాయుడు,శంకర్,మధు శరత్,సురేష్,అంజి,కృష్ణ,నాగార్జున వెంకటేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెహల్గాం మృతులకు యూటీఎఫ్ కొవ్వొత్తుల నివాళి




**నల్గొండ ,ఏప్రిల్ 25, మన సాక్షి:**

కాశ్మీర్ లోని పెహల్గాం లో జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీగా వెళ్లి అనంతరం మృతులకు నివాళులు అర్పించారు.రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం జిల్లా కార్యదర్శులు గేర నరసింహ, రమాదేవి, నలపరాజు వెంకన్న, కొమర్రాజు సైదులు, ఆడిట్ కమిటీ కన్వీనర్ మురళయ్య, మైనార్టీ గురుకుల జిల్లా కన్వీనర్ ప్రసాద్, సభ్యులు మధుసూదన్, సీనియర్ నాయకులు రాజశేఖర్, యాదగిరి రెడ్డి, భాను ప్రకాష్, వెంకటరెడ్డి, రమణ, సంధ్య, సంతోష వివిధ మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంపులో పడి బాలుడు మృతి



**చింతపల్లి,ఏప్రిల్ 25,మన సాక్షి:**

ప్రథమాదవశాత్తు నీటి సంపులో పడి బాలుడు మృతి చెందిన సంఘటన చింతపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చింతపల్లి ఎక్స్ రోడ్డువద్ద గండికోట మురళి సరస్వతి కుమారుడు గండికోట సతీష్ (6) తల్లితండ్రులు ఇంట్లో ఉండగా మురళి ఆడుకుంటూ ప్రమాదవశాత్తు ఇంటి ముందు ఉన్న నీటి సంపులో జారిపడి మరణించాడు. తల్లితండ్రులు బాబు గురించి వెతుకగా తన ఇంటి ముందున్న నీటి సంపులో బాబు మృదేహం లభ్యమయింది. ఒక గానొక్క కొడుకు చనిపోవడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బోరున విలపించిన దృశ్యం చూస్తే పలువురిని కంటతడి పెట్టించింది.

# రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి

**దోమ,ఏప్రిల్ 25,మన సాక్షి:**

మండల పరిధిలోని పాలెపల్లి గ్రామం నుండి దిర్సంపల్లి వెళ్ళు రోడ్డులో రెండు బైకులు ఎదురెదురుగా ఢీ కొనడం వలన ముగ్గురికి రక్త గాయాలు కాగా ఓ వ్యక్తి మరణించం జరిగింది. శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో లింగన్పల్లి గ్రామానికి చెందిన నాగని దస్తయ్య(40) తన యొక్క బైక్ పై నందర్బార్ నుండి తన స్వగ్రామం ఐన లింగనపల్లి వైపు వెళ్తుండగా అదే సమయం లో దిర్సంపల్లి గ్రామానికి చెందిన బైక్ పై చంద్రకంటి శ్రీనివాస్ (23), గొల్ల రమేష్ ఇద్దరు పాలేపల్లి గ్రామం నుండి దిర్సంపల్లి వెళ్ళు రోడ్డులో రెండు బైకులు ఎదురెదురుగా ఢీ కొనడం జరిగింది. ఈ ప్రమాదం లో నాగాని దస్తయ్య, చంద్రకంటి శ్రీను మరియు గొల్ల రమేష్ లకు తీవ్ర రక్త గాయాలు కావడంతో వారు ముగ్గురిని ఆసుపత్రి కి తరలించగా నాగని దస్తయ్య ఈషా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఏడున్నర గంటల ప్రాంతంలో చనిపోయినట్లు తెలిసిందని ,మృతదేహాన్ని పరిగి ప్రభుత్వ ఆసుపత్రి కి పోస్టుమార్టం గురించి పంపించడం జరిందని , పిర్యాదు అనంతరం తగు చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఆనంద్ కుమార్ అన్నారు.

# దేశ రక్షణకై అందరూ ఏకం రావాలి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 25, మన సాక్షి:**

దేశ సమగ్రతను దెబ్బతీసే విధంగా మతం పేరుతో ఉగ్రముకల చూస్తున్న సమయంలో దేశ రక్షణకై పార్టీలకు అతీతంగా అందరూ ఏకమై దేశం ఫస్ట్... మిగతా నెక్ట్స్.. అనే నినాదంతో ముందుకు వెళ్లాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పోగుల సైదులు గౌడ్ కూడా అభిప్రాయపడ్డారు. భారతదేశాన్ని దెబ్బతీసే ఆలోచనతో మతం పేరుతో మానవ సృష్టించిన పాకిస్తాన్ ఉగ్రమూకల ఏరివేతకు పాకిస్తాన్ రాచకాలను కష్టపడి చేసే సమయంలో రాజకీయ పార్టీలు ఏకమై రాజకీయాలు పక్కన పెట్టి దేశ సమగ్రత కాపాడే విధంగా దేశ రక్షణ పరమావధిగా నిర్ణయాలు తీసుకోవాలని అందుకు అందరూ కలిసి రావాలని అన్నారు. భారతదేశం సర్వమత సార్వభౌమాధికారాన్ని చూసి తట్టుకోలేని కుక్కల మొక్కలు దేశ సమగ్రత దెబ్బతీసే కుట్రలోభాగంగా ఇటీవల పహల్గాం లో అమాయకపు టూరిస్టుల చంపి మొత్తం పేరుతో మరణ హోమం సృష్టించాలని చూస్తున్నారు ఇటువంటి సమయంలో మతప్రస్తావం లేకుండా భారత దేశ ప్రజలందరూ దేశ సమగ్రతకు పాటుపడాలన్నారు. ఇటీవల జరిగిన అఖిలపక్షం సమావేశంలోఅన్ని రాజకీయ పార్టీలు దేశ రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు కట్టుబడి ఉండడం భారతదేశ ఐక్యత నిదర్శనం అన్నారు

# రైల్వే కూలి యాప్ తొలగించాలని వినతి



**మిర్యాలగూడ,ఏప్రిల్ 25, మన సాక్షి:**

రైల్వే శాఖలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ రైల్వే కూలీ యాప్ ను తొలగించి రైల్వే పోర్టర్లకు వృత్తి రక్షణ కల్పించాలని కోరుతూ జాతీయ పోర్టర్ల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రైల్వే స్టేషన్ సూపరిడెంట్ తారకేశ్వర్ కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మంగ్య నాయక్,అశోక్ మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితం రైల్వే శాఖ ఎంపిక చేసి ఆయా రైల్వేస్టేషన్లో పోర్టల్ని నియమించారని అన్నారు. ఎన్నో ఏళ్లుగా రైల్వే శాఖని నమ్ముకుని పని చేస్తున్న పోర్టర్లను రెగ్యులర్ చేసి శాఖలో ఉద్యోగాలు కేటాయించాలని కోరారు. ప్రైవేట్ యాప్ కారణంగా పోర్టర్లకు కనీస ఉపాధి కోల్పోయే పరిస్థితి దాపరించిందన్నారు. వృద్ధులు దివ్యాంగులకు బ్యాటరీ రిక్షాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రవీందర్ సైదా నాయక్ రమేష్ తదితరులు ఉన్నారు.

# నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**మిర్యాలగూడ, ఏప్రిల్ 25 మన సాక్షి :**



నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను శుక్రవారం రూరల్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లుగా వచ్చిన సమాచారం మేరకు పోలీసులు వెళ్లారు. కాగా తక్కెలపాడు గ్రామ శివారులోని మూసి వద్దకు వెళ్లగా అక్కడ నాలుగు ట్రాక్టర్లు ఇసుకతో నింపి ఉన్నాయి. పోలీసులు వస్తున్న విషయాన్ని గమనించిన వారు మూడు ట్రాక్టర్ల యజమానులు ట్రాలీ అక్కడే వదిలి ఇంజన్లతో పాటు పారిపోయారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లకు రెండు ట్రాలీలకు నెంబర్లు ఉండగా మరో రెండు ట్రాలీలకు నెంబర్ ర్యాలీలకు నెంబర్లు లేవు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం దాసారం గ్రామానికి చెందిన జనార్ధన్, సైదులు, నరేందర్ అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లుగా తెలియడంతో వారిపై కేసు నమోదు చేసి ఇసుక ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# నడుచుకుంటూ వెళ్తుండగా ఢీకొట్టిన వాహనం

**దేవరకొండ/ చింతపల్లి, ఏప్రిల్ 25, మన సాక్షి :**



హైదరాబాద్ - నాగార్జునసాగర్ రహదారి చింతపల్లి మండల పరిధిలోని వెంకటంపేట గేటు సమీపంలో ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో నసర్లపల్లి గ్రామంలో వెళ్ళంకి ఫ్రూట్స్ కంపెనీలో పని చేస్తున్న ఇద్దరు వ్యక్తులలు.. నడుచుకుంటూ వెళ్తున్నా అన్వర్ అలీ కి ద్విచక్ర వాహనం వెనుక నుంచి ఢీకొట్టడంతో చికిత్స కోసం వెంటనే దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది. ద్విచక్ర వాహనం నడుపుతున్న నసర్లపల్లి గ్రామానికి చెందిన ఇరబోని మల్లయ్యకు కాలుకు గాయం కావడం జరిగింది. వెళ్ళంకి ఫ్రూట్స్ కంపెనీలో పని చేస్తున్న అన్వర్ అలీ కిరాణం సామాన్ కోసం వెంగటంపేట గేటు మీద ఉన్న షాప్ కు వచ్చి కు సరుకులు తీసుకో పోతున్న సమయంలో వెనుక నుంచి వచ్చిన ద్విచక్ర వాహనం ఒకటే సారి ఢీకొట్టడంతో తలకు బలమైన గాయం కావడం తో 5 కుట్లు మరియు అత్యవసర చికిత్స కోసం సిటీ స్కాన్ కు ఇప్పించడం జరిగింది.

# 'ఆ తర్వాత ఒక్క క్షణం ఉన్నా..'



**తెలంగాణ:** జమ్మూ కాశ్మీర్ ఘటనల నేపథ్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశాలతో తెలంగాణ డీజీపీ జితేందర్ రెడ్డి రాష్ట్రంలోని పాకిస్థాన్ జాతీయులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. తెలంగాణలో ఉంటున్న పాకిస్థానీయులంతా వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు. దాదాపు 200 మందికి పైగా పాకిస్థానీయులు తెలంగాణలో ఉన్నారని, వారి వీసాలు త్వరలో ముగుస్తాయని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని డీజీపీ జితేందర్ రెడ్డి హెచ్చరించారు.

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన మారణహోమం నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇచ్చిన ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) జితేందర్ రెడ్డి రాష్ట్రంలోని పాకిస్థాన్ జాతీయులకు కఠినమైన అల్టిమేటం జారీ చేశారు. తెలంగాణలో ఉన్న పాకిస్థానీయులందరూ తక్షణమే భారత్‌ను విడిచి వెళ్లిపోవాలని హెచ్చరించారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా హైఅలర్ట్ ప్రకటించారు.

డీజీపీ జితేందర్ రెడ్డి శుక్రవారం (ఏప్రిల్ 25) రోజున మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో దాదాపు 200 మందికి పైగా పాకిస్తానీయులు ఉన్నట్లు సమాచారం అందిందని డీజీపీ తెలిపారు. వారి వీసాలు ఈ నెల 27వ తేదీ తర్వాత చెల్లుబాటు కావని తేల్చి చెప్పారు. మెడికల్ వీసాలపై ఉన్నవారికి కూడా ఈ నెల 29వ తేదీ వరకు మాత్రమే గడువు ఉంటుందని, ఆ తర్వాత ఒక్క క్షణం కూడా ఇక్కడ ఉండటానికి అనుమతించబోమని డీజీపీ కఠినంగా హెచ్చరించారు.

ఎవరైనా అక్రమంగా తెలంగాణలో ఉండాలని ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని డీజీపీ స్పష్టం చేశారు. అలాంటి వారిని జల్లెడ పట్టి బయటకు తీసుకొస్తామని.. వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని డీజీపీ తీవ్రంగా హెచ్చరించారు. పాకిస్థాన్ నుంచి వచ్చిన వారు తమ దేశానికి తిరిగి వెళ్లడానికి అటారి-వాఘా సరిహద్దు ఈ నెల 30వ తేదీ వరకు తెరిచి ఉంటుందని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం 208 మంది పాకిస్తానీయులు ఉన్నారని, వారిపై నిఘా ఉంచామని డీజీపీ జితేందర్ రెడ్డి వెల్లడించారు.

కాగా.. అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులతో ఫోన్‌లో మాట్లాడారు. ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాకిస్థాన్ జాతీయులను గుర్తించి, వారిని వెంటనే వెనక్కి పంపించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అమిత్ షా ఆదేశించారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయుల పూర్తి సమాచారాన్ని సేకరించి కేంద్రానికి పంపాలని కోరారు. ఆ సమాచారం ఆధారంగానే వారి వీసాల రద్దు ప్రక్రియ జరుగుతుందని కేంద్రం స్పష్టం చేసింది. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాకిస్థానీయులకు భారత్‌లో పర్యటించే అవకాశం లభించింది. అయితే, తాజా పరిణామాల నేపథ్యంలో ఈ పథకం కింద ప్రస్తుతం భారత్‌లో ఉన్న వారందరూ 48 గంటల్లో దేశం విడిచి వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ డీజీపీ జారీ చేసిన ఈ కఠినమైన ఆదేశాలు రాష్ట్రంలోని పాకిస్థాన్ జాతీయుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. నిర్ణీత గడువులోగా వారంతా తమ దేశాలకు తిరిగి వెళ్తారా లేదా అనేది వేచి చూడాలి. పోలీసులు ఈ విషయంలో మరింత కఠినంగా వ్యవహరించే అవకాశం ఉంది.

## ఆ జిల్లాల్లో భారీ వర్షాలు.. హైదరాబాద్‌లో కూడా..!



**తెలంగాణ:** తెలంగాణలో విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో రానున్న కొద్ది గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్‌లో సాయంత్రం వరకు పొడి వాతావరణం ఉన్నప్పటికీ, రాత్రికి బలమైన గాలులతో వర్షం కురిసే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

తెలంగాణలో విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు భీకరమైన ఎండలు, ఉక్కపోత, వేడి గాలులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే.. వడదెబ్బకు చాలా మంది పిట్టల్లా రాలిపోతున్న భయంకర పరిస్థితి నెలకొంది. ఓవైపు భానుడు నిప్పుల వర్షం కురిపిస్తుంటే.. మరోవైపు పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే.. తెలంగాణ వెదర్ మ్యాన్ మరో హెచ్చరికను మోసుకొచ్చాడు.

మెదక్ పరిసర ప్రాంతాలైన సిద్దిపేట, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో రానున్న కొద్ది గంటల్లో భీకర వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలంగాణ వెదర్ మ్యాన్ అంచనా వేశాడు. ఈరోజు (ఏప్రిల్ 25వ) సాయంత్రం నుంచే ఈ ప్రాంతాల్లో వాతావరణం వేగంగా మారుతోందని తెలుపగా.. అందుకు అనుగుణంగా ఇప్పటికే ఆయా చోట్ల వర్షం కూడా మొదలైనట్టు తెలుస్తోంది..

అధిక ఉష్ణోగ్రతల కారణంగా వాతావరణం అస్థిరంగా మారడంతో.. రాబోయే రెండు గంటల్లో ఈ ప్రాంతాల్లో బలమైన ఈదురు గాలులతో పాటు పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరించాడు. ఇక హైదరాబాద్ నగరంలో.. సాయంత్రం 7 గంటల వరకు పొడి వాతావరణం కొనసాగే అవకాశం ఉందని వెదర్ మ్యాన్ అంచనా వేశారు. అయితే.. మెదక్ ప్రాంతంలో కురిసే వర్షాల ప్రభావం హైదరాబాద్ మీద కూడా పడే అవకాశం ఉందని వెదర్ మ్యాన్ అంచనా వేస్తున్నాడు. రాత్రి వేళల్లో హైదరాబాద్‌లో కూడా బలమైన గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని చెప్తున్నాడు.

హైదరాబాద్, మెదక్ ప్రాంతాల ప్రజలు రాబోయే కొద్ది గంటల్లో వాతావరణంలో చోటుచేసుకునే భారీ మార్పులను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని,సురక్షితమైన ప్రదేశాల్లో తలదాచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా బలమైన గాలులు వీచే సమయంలో చెట్ల కింద లేదా విద్యుత్ స్తంభాల దగ్గర ఉండరాదని సూచిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రయాణాలు చేసేవాళ్లు ఈ వాతావరణ పరిస్థితుల ను దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## భారత్ సమ్మిట్‌లో అలా ముద్రించారా..?

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో జరిగిన 'భారత్ సమ్మిట్ 2025'లో తప్పుగా ఉన్న భారత పటం వివాదానికి దారితీసింది. జమ్మూ కాశ్మీర్‌ను సరిగా చూపించలేదని బీజేపీ తెలంగాణ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తోంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పోస్ట్ చేసిన ఫోటోతో ఇది వెలుగులోకి వచ్చింది. కాంగ్రెస్ దేశద్రోహానికి పాల్పడిందని బీజేపీ విమర్శిస్తోంది. ఇది దేశ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసే చర్య అని మండిపడుతోంది. ఈ వ్యవహారం ప్రస్తుతం రాజకీయ దుమారం రేపుతోంది.

జమ్మూ కాశ్మీర్‌లో పహల్గామ్‌లో జరిగిన మారణహోమంపై దేశమంతా రగిలిపోతున్న వేళ.. తెలంగాణ కాంగ్రెస్ మరో వివాదంలో చిక్కుకుంది. 'గ్లోబల్ జస్టిస్ అందించడమే ప్రధాన లక్ష్యం' అనే ఇతివృత్తంతో హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా ఏప్రిల్ 25 నుంచి ఏప్రిల్ 26 వరకు "భారత్ సమ్మిట్ 2025" నిర్వహిస్తుండగా.. సుమారు 100 దేశాల నుంచి 450 మంది విదేశీ ప్రతినిధులు పాల్గొంటున్న ఈ సమ్మిట్?లో.. ఏర్పాటు చేసిన భారతదేశ చిత్ర పటం తప్పుగా ఉండటం ఇప్పుడు సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. భారత సమ్మిట్‌లో పాల్గొన్న ఫోటోలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేయగా.. ఈ వివాదం చెలరేగింది.



రాజగోపాల్ రెడ్డి ఫొటోల్లో దూరంగా ఓ ఇండియా చిత్రం కనిపిస్తుండగా.. అందులో జమ్మూ కాశ్మీర్‌ను పూర్తిగా ముద్రించనట్టుగా కనిపిస్తోంది. దీంతో.. ఒక్కసారిగా వివాదం చెలరేగింది. బీజేపీ నేతలే కాకుండా చాలా మంది నెటిజన్లు.. ఈ విషయంపై తీవ్ర స్థాయిలో విమర్శలతో విరుచుకుపడ్డారు. ఈ పరిణామంతో కాసేపటికే ఆ పోస్ట్‌ని రాజగోపాల్ రెడ్డి డిలీట్ చేశారు.

అయినప్పటికీ.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పోస్ట్ చేసిన ఫొటోలను స్క్రీన్ షాట్ తీసిన.. బీజేపీ నేతలు, కార్యకర్తలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ రచ్చ చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ దేశద్రోహి, ప్రజావ్యతిరేక స్వభావాన్ని బహిర్గతం చేసే ఓ క్లాసిక్ ఉదాహరణ అని బీజేపీ నేతలు ఆరోపిస్తూ.. పోస్టులు పెడుతున్నారు.

ఈ మేరకు బీజేపీ తెలంగాణ అఫీషియల్ ఖాతాలో స్క్రీన్ షాట్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యాఖ్యలు పోస్టు చేశారు. తెలంగాణ ప్రజల పన్నుల నుంచి వచ్చిన ప్రభుత్వ నిధులను వినియోగిస్తూ.. కేవలం కాంగ్రెస్ పార్టీ నేతలు మాత్రమే ఆహ్వానితులుగా సమ్మిట్‌ను నిర్వహించారని ఆరోపించారు. ఇది కేవలం రాజకీయ నిర్లక్ష్యం మాత్రమే కాదు, ఇది దేశ ద్రోహం అని బీజేపీ తెలంగాణ అభివర్ణించారు.

కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మ్యాప్‌లో లద్దాఖ్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను ఉద్దేశపూర్వకంగా తొలగించారని బీజేపీ తెలంగాణ మండిపడింది. ఇది ప్రపంచానికి చాలా ప్రమాదకరమైన, నీచమైన సందేశాన్ని పంపుతోందని నిప్పులు చెరిగింది. అంటే ఇవి ఇకపై భారత్‌లో భాగం కావని వారి ఉద్దేశమంటూ విమర్శించింది. ప్రజల పన్ను డబ్బులతో నిర్వహించిన ఈ కార్యక్రమం మన జవాన్ల త్యాగాలను అవమానించడం మాత్రమే కాకుండా, భారత దేశ సార్వభౌమాధికారాన్ని నేరుగా దెబ్బతీయడంగా బీజేపీ తెలంగాణ తీవ్ర స్థాయిలో దుయ్యబట్టింది. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అన్ని రెడ్ లైన్స్ దాటి పోయిందని.. ఇది దేశద్రోహ చర్య అని స్పష్టంగా కనిపిస్తోందని బీజేపీ తెలంగాణ దుయ్యబట్టింది.

కాంగ్రెస్ పార్టీ ఇలాంటి వివాదాల్లో చిక్కుకోవడం ఇది మొదటిసారి కాదు. గత ఏడాది డిసెంబర్‌లో కర్ణాటకలోని బెళగావిలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల్లోనూ ఇదే తరహా వివాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో భారత దేశ పటాన్ని కశ్మీర్, లేహ్ లేకుండా ముద్రించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. బీజేపీ నాయకులు అప్పట్లో కాంగ్రెస్ పార్టీ కావాలనే దేశానికి వెన్నుపోటు పొడుస్తోందని తీవ్రంగా దుయ్యబట్టారు. ఇప్పుడు తాజాగా చోటుచేసుకున్న ఈ ఘటన కూడా అదే తరహా దేశద్రోహ చర్య అని బీజేపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై కాంగ్రెస్ పార్టీ వెంటనే స్పందించి వివరణ ఇవ్వాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్లు పెరుగుతున్నాయి. ఈ వ్యవహారం రానున్న రోజుల్లో రాజకీయంగా ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో వేచి చూడాలి.

## ఆ బార్‌లో లిక్కర్ తాగితే ఆస్పత్రి బెడ్ ఎక్కడమే..



**హైదరాబాద్:** కల్తీ అనే పదం వింటేనే ఒళ్లు జలదరిస్తుంది. తినే తిండి నుంచి మొదలుకొని పసిపిల్లల ఆహారం వరకు ప్రతిదీ కల్తీమయమైపో తోంది. కళ్లెదుటే కల్తీ జరుగుతున్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో సామాన్యులు బతుకుతున్నారు. అసలే రోజురోజుకూ ఆయుష్షు తగ్గిపోతున్న ఈ కాలంలో.. కల్తీ ఆహార పదార్థాలు ప్రజల ప్రాణాలతో చెలగాటమా డుతున్నాయి. తాజాగా వెలుగులోకి వచ్చిన కల్తీ మద్యం వ్యవహారం మరింత భయాన్ని కలిగిస్తోంది.

కొన్ని రోజుల క్రితం మహబూబ్‌నగర్ జిల్లాలో నకిలీ బీర్లు అమ్ముతున్నారనే ఆరోపణలు మరువకముందే.. ఇప్పుడు హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో ఒక ప్రముఖ రెస్టారెంట్‌లో కల్తీ మద్యం కలకలం సృష్టించింది. లింగంపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీలో ఉన్న ఓ బార్ లైసెన్స్ పునరుద్దరణ కాలేదు.. అంతేకాకుండా లైసెన్స్ ఫీజు కూడా చెల్లించలేదు. దీంతో రంగారెడ్డి ఏఈఎస్ జీవన్ కిరణ్.. ఎక్సైజ్ సిబ్బంది బార్‌ను తనిఖీ చేయడానికి వెళ్లారు. తనిఖీ సమయంలో.. కూకట్‌పల్లికి చెందిన సత్యనారాయణ.. పునిక్ పట్నాయక్ అనే ఇద్దరు వ్యక్తులు ఖరీదైన మద్యం బాటిళ్ల సీల్ తీసి, వాటిలో తక్కువ ధర కలిగిన మద్యాన్ని కలుపుతూ ఉండగా పట్టుబడ్డారు. వారు రూ. 2690 ధర కలిగిన జెమ్‌సన్ బాటిల్‌లో రూ. 1000 ధర కలిగిన ఓక్స్‌మిత్ మద్యాన్ని కలుపుతుండగా అధికారులు గుర్తించారు. బార్‌లో తనిఖీలు నిర్వహించిన ఎక్సైజ్ సిబ్బంది.. ఎక్కువ బాటిళ్లలో తక్కువ ధర కలిగిన మద్యాన్ని నింపిన 75 బాటిల్లను.. 55 ఖాళీ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన కల్తీ మద్యం విలువ సుమారు రూ. 1.48 లక్షలు ఉంటుందని అంచనా. గత కొంతకాలంగా ఈ బార్ లైసెన్స్ ఫీజు చెల్లించలేదు. దీనికి తోడు మద్యం డిపోల నుండి మద్యం తీసుకోవడం లేదనే అనుమానంతో ఎక్సైజ్ అధికారులు తనిఖీలకు వెళ్లారు. విచారణలో బార్ లైసెన్స్ ఓనర్ , మేనేజర్.. బార్‌లో పనిచేసే ఉద్యోగి ఇతర మద్యం దుకాణాల్లో తక్కువ ధర కలిగిన మద్యం బాటిళ్లను కొనుగో లు చేసి.. వాటిని ఎక్కువ ధర కలిగిన ఖాళీ బాటిళ్లలో కలిపి అమ్ము తూ డబ్బు సంపాదించుకుంటు న్నారని తేలింది. ఈ ముగ్గురిపై కేసు నమోదు చేసి వారిని లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు.

## ఎన్డీఎస్ఏ నివేదిక చూసి వాళ్లంతా సిగ్గుపడాలి

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో లోపాలపై ఎన్డీఎస్ఏ నివేదిక రాజకీయ దుమారం రేపింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధం జరుగుతోంది. ఎన్డీఎస్ఏ నివేదికను కేటీఆర్ ఎన్డీఏ నివేదికగా అభివర్ణించారు, ఇది బీజేపీ, కాంగ్రెస్ కలిసి రాసిన నివేదిక అని ఆరోపించారు. ఈ నివేదిక విశ్వసనీయతపై తెలంగాణ రాజకీయాల్లో చర్చ జరుగుతోంది.

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో అనేక లోపాలు ఉన్నాయని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) ఇచ్చిన తుది నివేదిక తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ నివేదికపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది.

శుక్రవారం మీడియాతో మాట్లాడిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్డీఎస్ఏ నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గుపడాలంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. "కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్టు కట్టారు. మీరే డిజైన్ చేశారు, మీరే కట్టారు, మీరు అధికారంలో ఉండగానే కూలిపోయింది." అని ఆయన దుయ్యబట్టారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు నిరుపయోగంగా ఉన్నాయని, ఈ ప్రాజెక్టు నిర్మాణం చేసినవారు, చేయించినవారు రైతులకు ద్రోహం చేశారని ఆయన ఆరోపించారు. "బీఆర్ఎస్ అబద్ధాలు, తప్పులపై బతకాలని అనుకుంటోంది, అది కుదరదు" అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

మరోవైపు.. ఎన్డీఎస్ఏ నివేదికపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఇది ఎన్డీఎస్ఏ నివేదిక కాదని, ఎన్డీఏ నివేదిక అని ఆయన విమర్శించారు. "బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నేతలు కలిసి రాసిన నివేదిక ఇది" అని ఆయన ఆరోపించారు. ఓ ప్రముఖ టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేటీఆర్ మాట్లాడుతూ, మేడిగడ్డను చూడకుండానే, అక్కడ ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండానే ఎన్డీఎస్ఏ నివేదిక వచ్చిందని ఆరోపించారు.

గుజరాత్‌లోని మోర్బీ వంతెన కూలి 141 మంది మరణిస్తే, బీహార్‌లో రోజూ బ్రిడ్జ్‌లు కూలుతున్నా ఎన్డీఎస్ఏ స్పందించలేదని ఆయన గుర్తు చేశారు. సుంకిశాల రిటర్నింగ్ వాల్ కూలిపోయినా, ఎస్ఎల్ బీసీ టన్నెల్ కూలి 60 రోజులు అయినా ఎన్డీఎస్ఏ పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. "కేవలం బీఆర్ఎస్‌ను బద్నాం చేయడానికే ఈ రకమైన రిపోర్టు ఇచ్చారు. ఈ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు ఏ రకంగా పనిచేస్తున్నాయో అందరికీ తెలుసు. ఎన్డీఎస్ఏ రిపోర్టు డిసెంబర్‌లో వస్తే, ఇప్పుడు సరిగ్గా బీఆర్ఎస్ రజతోత్సవ సభకు రెండు రోజుల ముందు బయటకు తీస్తున్నారు" అని కేటీఆర్ ఆరోపించారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్డీఎస్ఏ నివేదిక, దాని



విశ్వసనీయతపై ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ నివేదికపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మరింత ముదిరే అవకాశం కనిపిస్తోంది.

## 15 ఏళ్లు నిండిన మహిళలు డ్వాక్రాలో చేరేదెలా..?

**తెలంగాణ:** పొదుపు సంఘాలు లేదా డ్వాక్రా గ్రూపు సంఘాల గురించి తెలియని వారు ఉండరు. అయితే చాలా మంది మహిళలకు ఈ సంఘాల్లో ఎలా చేరాలో తెలియదు. ఇప్పటికీ చాలా మంది మహిళలు ఎటువంటి స్వయం సహాయక సంఘాలలోనూ సభ్యులు కాలేదు. మహిళలు పొదుపు సంఘాలలో సభ్యులుగా చేరి ప్రభుత్వం అందించే వివిధ రకాల రాయితీలతో కూడిన రుణాలను పొందడం చాలా మందికి తెలియక వెనుకబడిపోతున్నారు. సొంతంగా ఎదిగే అవకాశం ఉన్నా.. సరైన అవగాహన లేక ఆర్థికంగా అభివృద్ధి చెందలేకపోతున్నారు. కొత్తగా సభ్యులుగా చేరడానికి ఏమి చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.



మహిళా సంఘాలలో సభ్యులుగా చేరడానికి కొన్ని ప్రాథమిక నిబంధనలు ఉన్నాయి. ఆసక్తి ఉన్న మహిళకు తప్పనిసరిగా ఆధార్ కార్డు ఉండాలి. ఆధార్ కార్డులో పేర్కొన్న చిరునామా ఏ గ్రామం లేదా పట్టణంలో ఉంటే.. అదే ప్రాంతంలోని సంఘంలో సభ్యత్వం లభిస్తుంది. ఒకవేళ గతంలో ఏదైనా సంఘంలో సభ్యురాలిగా ఉండి, రుణాలు తిరిగి చెల్లించడంలో విఫలమైనా (డీఫాల్టర్ అయినా).. కొత్త సంఘాలలో సభ్యత్వం పొందడానికి అవకాశం ఉంటుంది.

18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న మహిళలు పొదుపు సంఘాలలో సభ్యులుగా చేరడానికి అర్హులు. అయితే ఇటీవల తెలంగాణ క్యాబినెట్ మహిళా స్వయం సహాయక సంఘాల్లో సభ్యత్వానికి కనీస వయసును 18 ఏండ్ల నుంచి 15 ఏండ్లకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకోగా.. గరిష్ట వయసును 60 ఏండ్ల నుంచి 65 ఏండ్లకు పెంచింది. ఇప్పటికీ ఏ పొదుపు సంఘంలోనూ సభ్యత్వం లేని మహిళలు కొత్తగా 10 మంది కలిసి ఒక స్వయం సహాయక సంఘంగా ఏర్పడవచ్చు. ఒకవేళ ఆ ప్రాంతంలో దివ్యాంగులు ఉంటే.. కేవలం ఐదుగురు సభ్యులతో కూడా ఒక ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు.

కొత్తగా ఏర్పడిన సంఘంలోని సభ్యులందరూ కలిసి.. సంఘం పేరు మీద ఒక ఉమ్మడి బ్యాంకు ఖాతాను తెరవాలి. సంఘం కార్యకలాపాలు సజావుగా సాగడానికి సభ్యులందరూ కలిసి ఒక అధ్యక్షురాలిని.. ఒక కార్యదర్శిని ఎన్నుకోవాలి. అలాగే ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసుకోవాలి. ఆ తర్వాత.. సంఘం లక్ష్యాలు, కార్యకలాపాల గురించి ఒక తీర్మానం ఆమోదించాలి. సంఘానికి ఒక ప్రత్యేకమైన పేరును నిర్ణయించాలి.

ఈ తీర్మానం కాపీని సంబంధిత బ్యాంకు మేనేజర్‌కు.. ఇందిరా క్రాంతి పథకం (ఐకేపీ) కమ్యూనిటీ కోఆర్డినేటర్‌కు అందజేయాలి. పట్టణ ప్రాంతాల్లోని మహిళలు మెప్మా (మున్సిపల్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) సిబ్బందిని కలిసి తీర్మాన ప్రతిని ఇవ్వాల్సి ఉంటుంది. సంఘం తీర్మానం ప్రకారం.. అధ్యక్షురాలు, కార్యదర్శి పేరు మీద బ్యాంకు లావాదేవీలు నిర్వహించబడతాయి.

కొత్తగా స్వయం సహాయక సంఘం ఏర్పాటు చేసుకున్న మహిళలకు.. వారి గ్రూపునకు కలిపి ప్రారంభంలో రూ. లక్ష నుండి రూ. 20 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉంటుంది. ఈ రుణాలను సకాలంలో తిరిగి చెల్లిస్తే.. ఆరు నెలల తర్వాత ఇంకా ఎక్కువ మొత్తంలో రుణాలు కూడా మంజూరు చేస్తారు. ఈ స్వయం సహాయక సంఘాలు మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి.. వారి స్వశక్తిని పెంచడానికి ఒక గొప్ప వేదికగా ఉపయోగపడతాయి. సరైన అవగాహన, సరైన మార్గదర్శకత్వంతో మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చు.

## రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు..

### 3 రోజుల్లో 30 మంది బలి.. ఈ జాగ్రత్తలు తీసుకోండి..



**తెలంగాణ:** తెలంగాణలో భానుడు భగభగమంటున్నాడు. ఎండలు మండిపోతున్నాయి, ప్రజలు అల్లాడిపోతున్నారు. వడదెబ్బకు పిట్టల్లా రాలిపోతున్నారు. గత మూడు రోజుల్లో 30 మందికి పైగా మృతి చెందడం కలకలం రేపుతోంది. రానున్న రోజుల్లో మరింత వేడి పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. మరి ఏం జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకోవాలంటే పూర్తి కథనం చదవండి.

తెలంగాణ రాష్ట్రంలో భానుడి ప్రతాపం కొనసాగుతోంది. ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతుండటంతో జనాలు విలవిల్లాడిపోతున్నారు. వడదెబ్బతో ప్రజలు పిట్ట పిల్లల్లా రాలిపోతున్నారు. వడదెబ్బకు రాష్ట్రవ్యాప్తంగా మరో ఏడుగురు బలవటం బాధాకరం. దీంతో.. గత మూడు రోజుల్లో వడదెబ్బ కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 30కి చేరింది. ఈ వరుస మరణాలు ప్రజల్లో తీవ్ర భయాందోళనలు కలిగిస్తున్నాయి.

తాజాగా నమోదైన వడదెబ్బ మరణాల వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లాలో ఇద్దరు, నిర్మల్ జిల్లాలో ఇద్దరు, జగిత్యాల జిల్లాలో ఒకరు, సూర్యాపేట జిల్లాలో ఒకరు మరియు జనగామ జిల్లాలో ఒకరు మృతి చెందారు. అధిక ఉష్ణోగ్రతలతో పాటు తీవ్రమైన ఉక్కపోత, వేడి గాలుల కారణంగా ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. ఎండ వేడిమిని తట్టుకోలేక సామాన్య ప్రజలు పిట్టల్లా రాలిపోతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మరోవైపు.. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు రావొద్దని, శరీరాన్ని చల్లగా ఉంచుకునేందుకు తగినంత నీరు త్రాగాలని, వదులైన దుస్తులు ధరించాలని నిపుణులు సూచిస్తున్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.